
RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 299, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 02 - ఫిబ్రవరి - 2027 , వెల రూ.5/-

## కేసీఆర్‌కు నోటీసులు...
## 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు



- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటైన సిట్ ఒక "సీఎం ఇన్‌స్ట్రక్షన్ టీమ్" అన్న హరీశ్
- కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులు రాజకీయ కక్షసాధింపు చర్యలేనని ఆగ్రహం
- పాలనలోని వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా అంటూ విమర్శలు

## 2047 మిషన్ లక్ష్యాల మేరకు
# బడ్జెట్ ప్రవేశపెట్టాం

- బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏమన్నారంటే...!
- త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ధీమా
- 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బడ్జెట్ ఉందన్న ప్రధాని



ఢిల్లీ: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ బడ్జెట్‌ను 'అద్భుత అవకాశాల రహదారి'గా అభివర్ణించారు. ఈ బడ్జెట్ ద్వారా భారతదేశం ప్రయాణిస్తున్న 'సంస్కరణల మిగతా.. 2లో

- ★ సహజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి
- ★ మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయింపు
- ★ హైదరాబాద్ సహా వివిధ నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం పథకం,
# హైదరాబాద్ సహా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు



ఢిల్లీ: రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో ఖనిజాల వెలికితీతకు ప్రత్యేక పథకం తీసుకువస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, ఒడిశా, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తీర ప్రాంత రాష్ట్రాలపై దృష్టి సారిస్తామని అన్నారు. సహజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహకం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆమె లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఫార్మా, విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో 3 కొత్త విద్యా సంస్థల స్థాపనకు నిర్ణయించినట్లు తెలిపారు. ఛాంపియన్ ఎంఎస్‌ఎంఈల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. సెమీ కండక్టర్ ఇండియా మిషన్ 2.0 కోసం రూ.40 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో కొత్తగా మూడు రసాయన పార్కుల స్థాపన, ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జౌళి రంగ విస్తరణ, ఆధునికీకరణ, ఉపాధి దిశగా మరిన్ని అడుగులు వేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు రూ.12.2 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మిగతా.. 2లో

## మేం ఏ రూట్లో వెళ్లినా విమర్శలు తప్పవు కదా



2లో

### బడ్జెట్ పై నిర్మలా సీతారామన్

ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పనే బడ్జెట్ ప్రధాన లక్ష్యమన్న నిర్మల
బయోఫార్మా రంగం అభివృద్ధికి రూ.10,000 కోట్ల కేటాయింపు
ఆరోగ్య మంత్రిత్వ శాఖకు 10% అధికంగా రూ.1.06 లక్షల కోట్లు

## రోడ్డు ప్రమాద బాధితులకు నిజంగా శుభవార్త...
## బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన నిర్మలమ్మ

మోటారు ప్రమాద పరిహారం వడ్డీకి పూర్తి పన్ను మినహాయింపు



2లో

ఈ వడ్డీపై టీడీఎస్ కూడా రద్దు చేస్తున్నట్టు వెల్లడి
కేంద్ర బడ్జెట్ 2026-27లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## నిరుద్యోగం, రైతుల కష్టాలను
# ప్రభుత్వం విస్మరించింది

### కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..
### వాస్తవాలను విస్మరించారన్న రాహుల్

స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్
ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ
మధ్యతరగతి, రైతులు, కార్మికులకు తీవ్ర నిరాశే మిగిలిందని వ్యాఖ్య




ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. మిగతా.. 2లో

## ఉద్యమ వ్యూహాలు రచించిన గదిలోనే
# విచారణపై కేసీఆర్ ఆవేదన

### 600 మంది ఫోన్ల ట్యాపింగ్‌పై ఆరోపణల నేపథ్యంలో విచారణ

- కేసీఆర్ నివాసంలోకి డాక్యుమెంట్లతో వెళ్లిన సిట్ అధికారులు...
- ఇప్పటికే పలువురు కీలక నేతల వాంగ్మూలాలు నమోదు
- ఇది రాజకీయ కక్ష సాధింపేనంటున్న బీఆర్ఎస్ నేతలు
- సిట్ విచారణకు ముందు కేసీఆర్ భావోద్వేగం!
- విచారణకు న్యాయవాదులను అనుమతించని సిట్
- నందినగర్ నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు




హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ విచారించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు ఆదివారం మధ్యాహ్నం పలు డాక్యుమెంట్లతో హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసంలోకి వెళ్లారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆయనను ప్రశ్నిస్తున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సిట్ అధికారులు వీడియో రికార్డు చేస్తున్నారు. మిగతా.. 2లో



2లో

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. ఎంపీలంతా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

- ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయి
- మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించాం
- బయోఫార్మాపై ఫోకస్ చేశారని.. దాంట్లో కూడా తెలంగాణను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం
- సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదు

# పనిచేసే వారికి పట్టం..
# మారకుంటే నమస్కారం..

### కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్!

- ★ కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- ★ నిజంగా కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని భరోసా
- ★ పనితీరు బాగోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెడతానని హెచ్చరిక
- ★ కుప్పం మోడల్‌నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి
- ★ ఒకే సీజన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి


రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపించామని వ్యాఖ్య



అమరావతి: ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మిగతా.. 2లో

## బ్యాలెన్స్ కుదిరింది...

### కేంద్ర బడ్జెట్‌పై మంత్రి నారా లోకేశ్ స్పందన



కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన మంత్రి నారా లోకేశ్
భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస
ఏపీకి క్రిటికల్ మినరల్ కారిడార్,
హైస్పీడ్ రైలు వంటివి లబ్ధి చేకూరుస్తాయి
పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడి

అమరావతి: కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. ఇది దేశ వృద్ధికి, దీర్ఘకాలిక ఆశయాలకు అనుగుణంగా ఉన్న సమతుల్య బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ బడ్జెట్‌ను రూపొందించిన ప్రధాని నరేంద్ర మోదీ, మిగతా.. 2లో




2లో

## ఎన్డీయేలో చంద్రబాబు కీలకంగా ఉన్నా, బడ్జెట్ లో ఏపీకి వచ్చింది గుండు సున్నా

- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శ
- ఎన్డీయేలో చంద్రబాబు కీలక పాత్రలో ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరలేదని ఆరోపణ
- అమరావతికి నిధులు ఇవ్వకుండా అప్పులు అంటగట్టడం దుర్మార్గమని వ్యాఖ్య
- పోలవరం ప్రాజెక్టుకు నిధులు తగ్గించి, ఎత్తు తగ్గించే కుట్ర చేస్తున్నారని ఫైర్
- విభజన హామీలు, ప్రత్యేక హోదాను కేంద్రం పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం

## ఎన్డీయేలో చంద్రబాబు కీలకంగా ఉన్నా
# బడ్జెట్ లో ఏపీకి వచ్చింది గుండు సున్నా

అమరావతి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని, 50 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌లో ఏపీకి లభించింది గుండు సున్నా అని ఆమె విమర్శించారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రులను దగా చేసిన బడ్జెట్ అని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కేంద్రం అణగదొక్కిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌పై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "విభజన హామీలలో ఒక్కదానికీ దిక్కులేదు. ప్రత్యేక హోదా ఊసే లేదు. వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. రాష్ట్ర జీవనాడి పోలవరానికి నిధులు కేటాయించకుండా జీవం తీశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కనికరం చూపలేదు, కడప స్టీల్ ప్లాంట్ వైపు కన్నెత్తి చూడలేదు. మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్ల ప్రస్తావనే లేదు" అని షర్మిల మండిపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంపై కేంద్రం తీరును ఆమె తప్పుబట్టారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించాలనుకున్న రాజధానికి కేవలం రూ.1,500 కోట్లు అప్పు ఇప్పిస్తామనడం దారుణమని అన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత కాదా అని ప్రశ్నించారు. గతేడాది ఇస్తామన్న రూ.15 వేల కోట్ల అప్పు ఏమైందని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.3 వేల కోట్లు కేటాయించడంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లుగా ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్లకు పెంచే ప్రతిపాదనను కేంద్రం పట్టించుకోలేదని, కేవలం 41.15 మీటర్లకే పరిమితం చేయాలని చూస్తోందని ఆరోపించారు. రూ.20 వేల కోట్ల పునరావాస ప్యాకేజీ కోసం ప్రాజెక్టును బలిపెడుతున్నారని, ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం ఆయన పాలనా తీరుకు నిదర్శనమని విమర్శించారు.

## కేసీఆర్‌కు నోటీసులు...
# 'సిట్'కు కొత్త అర్థం చెప్పిన హరీశ్ రావు

ఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది 'సిట్' కాదని, 'సీఎం ఇన్వెస్టిగేషన్ టీమ్' అని ఆయన కొత్త అర్థం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి ఫోన్‌లో ఏది చెబితే, పోలీసులు అక్షరాలా అదే పాటిస్తున్నారని ఆరోపించారు. సిట్ స్వతంత్రంగా పనిచేయడం లేదని, సీఎం కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారమే నడుచుకుంటోందని, "సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్" అన్నట్లుగా వారి వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగమని హరీశ్ రావు అభివర్ణించారు. ఈ నోటీసుల వెనుక చట్టం లేదని, కేవలం సీఎం రేవంత్ రెడ్డి అహంకారం, రాజకీయ ప్రతీకారం మాత్రమే ఉన్నాయని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన నేతకు కనీస మర్యాద ఇవ్వకుండా, ఆయన నివాసం ఎక్కడ ఉందో రాష్ట్రమంతటికీ తెలిసినా, నందినగర్‌లోని ఇంటి గోడకు నోటీసులు అంటించడం కాంగ్రెస్ ప్రభుత్వ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ సిట్ డ్రామా ఆడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. వరుస కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు, మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు చట్టబద్ధం కానప్పటికీ, అనుసరించిన విధానం రాజ్యాంగ విరుద్ధమైనప్పటికీ.. కేసీఆర్ ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా, భారత పౌరుడిగా దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తున్నారని హరీశ్ రావు తెలిపారు. అయినప్పటికీ పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని, గజ్వేల్ నుంచి హైదరాబాద్ వరకు వేలాది మందిని మోహరించి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వారిని ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రైతు కష్టాలు, యువత ఉద్యోగాలు, పింఛన్ల పెంపు వంటి అంశాలను గాలికొదిలి, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని విమర్శించారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం..
# ఎంపీలంతా కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిరాశకు గురి చేసిందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నారు. బయోఫార్మాపై ఫోకస్ చేశారని.. దాంట్లో కూడా తెలంగాణను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ లాంటి కంపెనీని హైదరాబాద్‌లో పెట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్న భట్టి.. కెమికల్ పార్క్‌లో కూడా హైదరాబాద్‌కు చోటు దక్కలేదని విమర్శించారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ కేంద్రం.. . దానిని కూడా ముంబయికి తరలించారని, తెలంగాణ రాష్ట్రం ఏం తప్పు చేసిందని భట్టి ప్రశ్నించారు. రీజినల్ మెడికల్ హబ్ అని మెన్షన్ చేసినా... అందులో కూడా తెలంగాణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసినా సాయం అందలేదన్నారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినా...టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదన్నారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి న్యూజిలాండ్ ట్రైబ్స్ కూడా వచ్చారని.. కానీ, కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై రాజకీయాలకు అతీతంగా.. రాష్ట్రంలోని ఎంపీలు అందరూ కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని పేర్కొన్నారు.

## ఉద్యమ వ్యూహాలు రచించిన
# గదిలోనే విచారణపై కేసీఆర్ ఆవేదన

మొదటి పేజి తరువాయి

ఈ విచారణ కోసం కేసీఆర్ ఉదయం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి నందినగర్ నివాసానికి చేరుకున్నారు. ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు. విచారణకు సిట్ అధికారులు పూర్తి సన్నద్ధతతో రాగా, కేసీఆర్ కూడా తన వెంట ఒక నోట్‌బుక్, కొన్ని ముఖ్యమైన పత్రాలను తెచ్చుకున్నారు. సిట్ బృందంలో మాదాపూర్ డీసీపీ రీతిరాజ్, ఐపీఎస్ అధికారులు విజయ్‌కుమార్, నారాయణరెడ్డి సహా పలువురు సీనియర్ అధికారులు ఉన్నారు. కేసీఆర్ వెంట మాజీ ఎంపీ సంతోశ్ రావు ఉండేందుకు అనుమతి ఉందని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ లీగల్ టీమ్ సిట్‌కు తెలియజేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులతో సహా దాదాపు 600 మందికి పైగా వ్యక్తుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ఈ కేసులో ప్రధాన ఆరోపణ. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావుతో పాటు, కేటీఆర్, హరీశ్ రావు వంటి బీఆర్ఎస్ ముఖ్య నేతలను సిట్ ఇప్పటికే ప్రశ్నించింది. పలువురు పోలీసు అధికారులను అరెస్టు కూడా చేసింది.

### సిట్ విచారణకు ముందు కేసీఆర్ భావోద్వేగం!

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిట్ విచారణ ఎదుర్కొంటున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ విచారణ షురూ అయింది. విచారణకు ముందు మధ్యాహ్న భోజన సమయంలో కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనైనట్లు తెలిసింది. తెలంగాణ సాధనకు వ్యూహరచన చేసిన గదిలోనే ఇప్పుడు విచారణ ఎదుర్కోవాల్సి రావడం తనను తీవ్రంగా బాధిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "స్వరాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. కీలక చర్చలు జరిపాను. అలాంటి చోట ఈ పరిస్థితి వస్తుందని ఊహించలేదు" అని కేసీఆర్ వ్యాఖ్యానించినట్టు సమాచారం. విచారణ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నందినగర్ పరిసరాల్లో భారీ బందోబస్తు మోహరించారు. విచారణ ప్రారంభం కాగానే మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఇతర నేతలను బయటకు పంపించారు. నిబంధనల ప్రకారం కేసీఆర్ తరఫున న్యాయవాదులను లోపలికి అనుమతించేందుకు సిట్ అధికారులు నిరాకరించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి ఉదయం నందినగర్‌కు చేరుకున్న కేసీఆర్, మధ్యాహ్నం నుంచి విచారణలో పాల్గొన్నారు. ఈ కేసు విచారణ తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సౌమ్య
# కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: కవిత
### ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి తీవ్రంగా
### కలచివేసిందన్న కల్వకుంట్ల కవిత
### కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కవిత
### సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్

హైదరాబాద్: ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. నిజామాబాద్‌లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు. సౌమ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం పథకం,
# హైదరాబాద్ సహా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు

మొదటి పేజి తరువాయి

మన జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ, మెగా టెక్స్‌టైల్స్ పార్కులు, పరిశ్రమలకు విద్యా సంస్థల అనుసంధానం వంటి వాటిని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు

ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 1. పుణే-హైదరాబాద్, 2. హైదరాబాద్-బెంగళూరు, 3. హైదరాబాద్-చెన్నై, 4. ముంబై-పుణే, 5. బెంగళూరు-చెన్నై, 6. ఢిల్లీ-వారణాసి, 7. వారణాసి-సిలిగురి కారిడార్లను ప్రకటించారు. వారణాసి, పాట్నాలలో షిప్ రిపేర్ కర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ కోసం బ్యాంకింగ్ రంగంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. టెక్స్‌టైల్ రంగం కోసం 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రంగం కోసం వచ్చే ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.2 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మూడు ఆయుర్వేద ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సులను తీసుకు రానున్నట్లు తెలిపారు.

# మేం ఏ రూట్లో వెళ్లినా విమర్శలు తప్పవు కదా

ఢిల్లీ: దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, అన్ని రంగాల్లో ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించడమే లక్ష్యంగా 2026-27 కేంద్ర బడ్జెట్‌ను రూపొందించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నేడు బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ బడ్జెట్.. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్" స్ఫూర్తితో 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మార్గం సుగమం చేస్తుందని ఆమె అన్నారు. పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు వంటి ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత ఎందుకు ఇవ్వలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు, నిర్మలా సీతారామన్ చమత్కరిస్తూ.. "ప్రభుత్వం ఏ మార్గంలో వెళ్లినా విమర్శలు తప్పవు కదా" అని సమాధానమిచ్చారు. ఈ బడ్జెట్ కేవలం కేటాయింపులకు పరిమితం కాలేదని, దేశ ఉత్పాదకతను పెంచేందుకు నిర్మాణాత్మక సంస్కరణలతో కూడిన ఒక పటిష్టమైన వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ వివరించారు. "స్థిరమైన ఆర్థిక విస్తరణ ద్వారా వృద్ధి వేగాన్ని కొనసాగించేలా ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దాం. టెక్నాలజీ ఆధారిత, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిబద్ధత ఇందులో ప్రతిబింబిస్తుంది," అని ఆమె తెలిపారు. బడ్జెట్‌లోని కీలక ప్రతిపాదనలను వివరిస్తూ, బయోఫార్మా రంగంలో భారత్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకునేందుకు రాబోయే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఇది ఈ రంగంలో మన దేశ నాయకత్వాన్ని సుస్థిరపరుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఈసారి బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చామని, ముఖ్యంగా మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు కేటాయింపులను గత ఆర్థిక సంవత్సరం (2025-26) సవరించిన అంచనాల కంటే దాదాపు 10 శాతం పెంచి రూ.1,06,530.42 కోట్లకు చేర్చినట్లు తెలిపారు. ఆరోగ్య రంగంలో మానవ వనరులను బలోపేతం చేసేందుకు రాబోయే ఐదేళ్లలో ఆప్టోమెట్రీ, రేడియాలజీ, అనస్థీషియా వంటి 10 విభాగాల్లో లక్ష మంది అనుబంధ ఆరోగ్య నిపుణులను తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు, దేశవ్యాప్తంగా మరిన్ని అత్యవసర, ట్రామా సెంటర్లు, నిమ్హాన్స్ వంటి మానసిక ఆరోగ్య సంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధుల సంరక్షణ కోసం 1.5 లక్షల మంది కేర్‌గివర్లను కూడా సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో కొత్తగా ప్రతిపాదించిన రేర్ ఎర్త్ కారిడార్ల విజయంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఏర్పాటు చేసిన డిఫెన్స్ కారిడార్ల విజయాన్ని ఈ సందర్భంగా ఉదాహరణగా చూపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నిజంగా శుభవార్త...
# బడ్జెట్‌లో కీలక ప్రకటన చేసిన నిర్మలమ్మ

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితులకు, వారి కుటుంబాలకు భారీ ఊరట కల్పించే కీలక నిర్ణయం తీసుకుంది. మోటారు వాహన ప్రమాదాల్లో బాధితులకు లభించే పరిహారంపై వచ్చే వడ్డీకి పూర్తిస్థాయిలో ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. నేడు పార్లమెంటులో 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో పాటు, ఇకపై ఈ వడ్డీ చెల్లింపులపై మూలధనం వద్ద పన్ను కోత కూడా ఉండదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, మోటారు ప్రమాదాల క్లెయిమ్స్ ట్రైబ్యునల్ ఇచ్చే పరిహారంపై వచ్చే వడ్డీని ఆదాయంగా పరిగణించి పన్ను విధిస్తున్నారు. క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం కారణంగా వడ్డీ మొత్తం గణనీయంగా పెరిగి, బాధితులు పన్ను రూపంలో కొంత మొత్తాన్ని కోల్పోతున్నారు. వైద్యం, పునరావాసం కోసం అందాల్సిన పరిహారం తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ మానవతా దృక్పథంతో కూడిన నిర్ణయం తీసుకుంది. "మోటారు ప్రమాదాల క్లెయిమ్స్ ట్రైబ్యునల్ ద్వారా ఏదేని సహజ వ్యక్తికి లభించే వడ్డీకి ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. దీనిపై ఎలాంటి టీడీఎస్ ఉండదు" అని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ కొత్త నిబంధన 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని న్యాయ నిపుణులు, బాధితుల హక్కుల సంఘాలు స్వాగతించాయి. ఈ మార్పుతో దేశవ్యాప్తంగా లక్షలాది బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడంతో పాటు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది.

## నిరుద్యోగం, రైతుల కష్టాలను
# ప్రభుత్వం విస్మరించింది

మొదటి పేజి తరువాయి

"ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు. అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు. "ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు

# బ్యాలెన్స్ కుదిరింది...
## కేంద్ర బడ్జెట్‌పై మంత్రి నారా లోకేశ్ స్పందన

మొదటి పేజి తరువాయి

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ బడ్జెట్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనాలు చేకూరనున్నాయని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, క్రిటికల్ మినరల్ కారిడార్, హై-స్పీడ్ రైలు కనెక్టివిటీ, డేటా సెంటర్లకు పన్ను ప్రోత్సాహకాలు వంటి కీలక ప్రతిపాదనలు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. వీటితో పాటు ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి ప్రోత్సాహం, పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం వంటివి ఏపీకి సానుకూల అంశాలని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లోని ఈ అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రంలో పెట్టుబడులను వేగవంతం చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించి, ఆంధ్రప్రదేశ్ తదుపరి దశ వృద్ధికి బాటలు వేస్తామని ఆయన వివరించారు. ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

# పనిచేసే వారికి పట్టం..
# మారకుంటే నమస్కారం..

మొదటి పేజి తరువాయి

'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. "ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకున్నా పార్టీ జెండా మోసిన షణ్ముఖ రెడ్డికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే ఇందుకు నిదర్శనం. నిన్నటి వరకు సామాన్య కార్యకర్తగా ఉన్న ఆయన, ఈరోజు పార్లమెంట్ అధ్యక్షుడయ్యారు. ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండే గుర్తింపు" అని పేర్కొన్నారు. తన కష్టాన్ని గుర్తించినందుకు షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురై అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ నిలదొక్కుకోగలిగిందని, అందుకే ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనంతటి మెజారిటీని కూటమికి కట్టబెట్టారని చంద్రబాబు అన్నారు. వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయిందని, ప్రజలతో మమేకమైతేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితం 2028 నాటికి 50 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రజల భవిష్యత్, వారి సంక్షేమం కోసమే నా ప్రతి ఆలోచన ఉంటుంది" అని తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకే సీజన్‌లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, లేదంటే ఈ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేదని గుర్తుచేశారు. "రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ అగ్రస్థానంలో ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి వంటి నగరాలు దేశానికి అవసరమని ఆర్థిక సర్వే కూడా చెప్పిందని గుర్తుచేశారు. తన పాలనా శైలిని వివరిస్తూ, "నేను నిర్మొహమాటంగా మాట్లాడతా, వాస్తవాలు చెబుతా. తప్పులు సరిచేసుకోమని సూచిస్తా. అప్పటికీ పనితీరు మార్చుకోకపోతే నమస్కారం పెట్టి పక్కన పెడతాను" అని గట్టిగా హెచ్చరించారు. ప్రతి వారం ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తున్నానని, కార్యకర్తలకు, తనకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పంలోని 150 చెరువులను నింపినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలని కోరారు.

## 2047 మిషన్ లక్ష్యాల మేరకు
# బడ్జెట్ ప్రవేశపెట్టాం

మొదటి పేజి తరువాయి

ప్రయాణిస్తున్న 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్'కు కొత్త శక్తి, ఊపు లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేసేలా ఈ బడ్జెట్ ఉందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ చారిత్రాత్మకమైనదని, ఇది భారత 'నారీ శక్తి'కి బలమైన ప్రతిబింబమని ప్రధాని అన్నారు. "మహిళా ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారు" అని ఆయన కొనియాడారు. ప్రస్తుత కలలను వాస్తవంగా మార్చి, 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాధించే దిశగా దేశం వేగంగా దూసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ బలమైన పునాది వేస్తుందని మోదీ తెలిపారు. "ఈ బడ్జెట్ చాలా ప్రత్యేకమైనది. అధిక మూలధన వ్యయం, అధిక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే, ద్రవ్య లోటును తగ్గించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంపై దృష్టి సారిస్తుంది. కేవలం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఉండటంతోనే 140 కోట్ల మంది భారతీయులు సంతృప్తి చెందరు, త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' మిషన్లను వేగవంతం చేయడానికి సాహసోపేతమైన దార్శనికతను అందించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కొత్త, సన్‌రైజ్ రంగాలకు అపూర్వమైన మద్దతు లభించిందన్నారు. "బయో-ఫార్మా శక్తి మిషన్, సెమీకండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పథకం, రేర్ ఎర్త్ కారిడార్ల అభివృద్ధి, కీలక ఖనిజాలపై దృష్టి, టెక్స్‌టైల్ రంగానికి కొత్త పథకాలు, హై-టెక్, టెక్-ఆధారిత తయారీని ప్రోత్సహించడం వంటివి ప్రపంచవ్యాప్తంగా భారతదేశం ఎదగడానికి కొత్త బలాన్ని అందిస్తాయి" అని ఆయన వివరించారు. మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి బడ్జెట్‌లో కీలక చర్యలు తీసుకున్నారని ప్రధాని తెలిపారు. ప్రత్యేకించి సరుకు రవాణా కారిడార్లు, హై-స్పీడ్ రైల్ కారిడార్లు, టైర్-2, టైర్-3 నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, నగరాలకు బలమైన ఆర్థిక పునాదిని అందించడానికి మున్సిపల్ బాండ్లను ప్రోత్సహించడం వంటి చర్యలన్నీ వికసిత భారత్ వృద్ధి ప్రస్థానాన్ని వేగవంతం చేస్తాయని ఆయన అన్నారు. ఆర్థిక మంత్రి పార్లమెంటులో చెప్పినట్లుగా, ఇది 'యువశక్తి బడ్జెట్' అని మోదీ అన్నారు. ఈ బడ్జెట్‌లోని కేటాయింపులు వివిధ రంగాలలో నాయకులను, ఆవిష్కర్తలను, సృష్టికర్తలను తయారు చేస్తాయని తెలిపారు. మెడికల్ హబ్‌ల నిర్మాణం, ఏవీజీసీ రంగాల ప్రోత్సాహం, పర్యాటకం, ఖేలో ఇండియా మిషన్ ద్వారా యువత రాణించడానికి, నాయకత్వం వహించడానికి మార్గాలను తెరుస్తుందన్నారు. "భారతదేశాన్ని గ్లోబల్ డేటా సెంటర్ హబ్‌గా మార్చడానికి పెద్ద పన్ను మినహాయింపు ప్రకటించాం. ఇది ఉపాధి కల్పనను గణనీయంగా పెంచుతుంది" అని పేర్కొంటూ యువతను ప్రత్యేకంగా అభినందించారు. మహిళల నేతృత్వంలోని స్వయం సహాయక సంఘాల కోసం ఆధునిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇస్తుందని మోదీ వెల్లడించారు. బాలికల విద్యను సులభతరం చేసేందుకు ప్రతి జిల్లాలో కొత్త హాస్టళ్లు నిర్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ వ్యవసాయం, మత్స్య రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని, కొబ్బరి, జీడిపప్పు, కోకో, గంధపు చెక్కల రైతులకు మద్దతుగా కీలక చర్యలు ఉన్నాయని తెలిపారు. 'భారత్ విస్తార్ ఏఐ టూల్' రైతులకు వారి సొంత భాషలో సమాచారం అందించడంలో ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ ఆశాజనకంగా ఉందని, దేశ ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. గ్రామస్తులు, పేదలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ఈ భవిష్యత్, సమ్మిళిత బడ్జెట్‌ను రూపొందించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆమె బృందాన్ని మరోసారి అభినందించారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం...
# ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్: సీఎం చంద్రబాబు

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల బలోపేతానికి తాము ఇస్తున్న ప్రాధాన్యతకు అనుగుణంగా కేంద్రం 75 శాతం క్రెడిట్ గ్యారెంటీ ఇవ్వడం, రాష్ట్రం తరఫున మరో 20 శాతం అందిస్తుండటంతో ఈ రంగానికి భరోసా లభిస్తుందని తెలిపారు. మహిళలు, రైతులు, యువత సాధికారత సాధించేలా ఈ బడ్జెట్ ఉందని, ఇది 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. ఆర్థిక మంత్రి సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, దేశానికి సరైన దిశానిర్దేశం చేసేలా ఉందని కొనియాడారు.

### రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట

ఈ బడ్జెట్‌లో ప్రకటించిన మూడు కీలకమైన హైస్పీడ్ రైల్ కారిడార్లు (హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, బెంగళూరు-చెన్నై) ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా అమరావతి, తిరుపతి, పలమనేరు, చిత్తూరు వంటి కీలక ప్రాంతాలు అనుసంధానమవుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో ఉన్న 'రేర్ ఎర్త్ కారిడార్' ద్వారా విలువైన ఖనిజాలను వెలికితీసి, క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు. ఐఎస్ఎం 2.0 కింద సెమీకండక్టర్ల కోసం రూ.40 వేల కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను మినహాయింపులు ఇవ్వడం ఒక చారిత్రక నిర్ణయమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల భారత్ గ్లోబల్ డేటా హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విశాఖకు గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయని గుర్తుచేశారు. ఈ డేటా సెంటర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధికి ఊతమిచ్చి, భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో బిల్ గేట్స్ కూడా అమరావతిలో పర్యటించనున్నారని, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నెక్స్ట్ జెన్ టెక్నాలజీలకు ఏపీ చిరునామాగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం

కేంద్ర బడ్జెట్‌లో అరకు ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశాన్ని చేర్చడం హర్షణీయమని సీఎం అన్నారు. దీంతోపాటు పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించడం వల్ల ఫ్లెమింగో వంటి అరుదైన పక్షుల సంరక్షణకు, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్, అంతర్గత జలరవాణాకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కొబ్బరి, జీడి, కోకో, చందనం వంటి ఉద్యాన పంటలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా రాయలసీమను ప్రపంచంలోనే అత్యుత్తమ హార్టికల్చర్ క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని, 'పూర్వోదయ' పథకం నిధులు ఇందుకు దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు ఈ ఏడాది గేమ్ ఛేంజర్‌గా మారుతుందని, ఇది బయోసైన్స్‌లో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని చంద్రబాబు తెలిపారు. 2019-24 మధ్య వారసత్వంగా వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ, కేంద్ర బడ్జెట్ అందించిన అవకాశాలను అందిపుచ్చుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# కుష్ఠ వ్యాధి ప్రాణంతకం కాదు, నయమౌతుంది

## కుష్ఠ వ్యాధి ప్రాణంతకం కాదు , నయమౌతుందని వైద్యులు తెలిపారు




నేటి శుభోదయ - వెలుగోడు న్యూస్ :నంద్యాల జిల్లా ప్రతినిధి.: ఆంధ్రప్రదేశ్ వాలంటరీ హెల్త్ అసోసియేషన్ సహకారంతో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శుక్రవారం వెలుగోడు పట్టణం లోని ఎంపీడీఓ ఆఫీస్ నందు ప్రపంచ కుష్ఠ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించడం జరిగినది.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి బాక్టీరియా వల్ల వస్తుందని, ఇది చర్మం మరియు నరాల పై ప్రభావం చూపిస్తుందని ఈ వ్యాధి తెలిసిన వెంటనే చికిత్స తీసుకుంటే అత్యంత ప్రమాదం కాదని అందుకు తగిన అవగాహనా చాలా అవసరం అని తెలుపడం జరిగింది. సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. జహీర్ వలి డా. నజీర్ అహ్మద్ , హెల్త్ సూపర్ వైజర్లు శ్రీదేవి , ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు , స్టార్ యూత్ అసోసియేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ .ఖాదర్ వలి, మేరీబా స్వచ్ఛంద సంస్థ ఏ.ఒ జుల్ఫికర్, మహేశ్వరీ , ఏ ఎన్ ఎం లు మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రతిభకు ఘనమైన వేడుక : మాంట్‌ఫోర్ట్ ఫియెస్టా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల గుట్టల బజార్ ఏరియా లోని మాంట్ ఫోర్ట్ హై స్కూల్లో విద్యా రంగానికి చిరస్థాయిగా నిలిచిన సంస్థ స్థాపకులు సెంట్ లూయిస్ మాంట్ ఫోర్ట్ 353వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, సెంట్ లూయిస్ మాంట్ ఫోర్ట్ సేవలు, ఆయన విద్యా తత్వం, నైతిక విలువలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆయన ఆశయాలను ప్రతిబింబించారు. పాఠశాల యాజమాన్యం బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యతో పాటు విలువలను పెంపొందించడమే మాంట్ ఫోర్ట్ ముఖ్య లక్ష్యమని, ఆ ఆదర్శాలను కొనసాగించేందుకు మాంట్ ఫోర్ట్ స్కూల్ కట్టుబడి ఉందని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవ వేడుక, సెంట్ లూయిస్ మాంట్ ఫోర్ట్ జయంతి సర్వతో ముఖాభివృద్ధిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, గీతాలు నిర్వహించ బడాయి. విద్యా, క్రీడా, సహపాఠ్య కార్యకలాపాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం, మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు పూర్వ విద్యార్థులకు సన్మానం, వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హౌస్‌కు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందజేశారు. ఈ వేడుకల్లో బ్రదర్ జోష్, బ్రదర్ థామస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్, అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థుల బ్యాచ్ ఆర్ జే సి కృష్ణ, అర్లప్ప, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ కక్ష సాధింపు తో కేసీఆర్ కు నోటీసులు

### కేసీఆర్ జోలికి వస్తే కాంగ్రెస్ కు

### ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు : మాజీ ఎంపీ నామ

### మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకు

### కేసీఆర్ కి సిట్ నోటీసులు : మాజీ ఎంపీ నామ



ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే సిట్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం వరుసగా నోటీసులు జారీ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ విచారణకు సహకరించబోనని ఎక్కడా చెప్పలేదని, కేసీఆర్ చట్టాన్ని గౌరవించే నాయకుడని, విచారణ కు పూర్తిగా సహకరిస్తానని చెప్పారని, తాను నివాసం ఉంటున్న ఎర్రవల్లి లో విచారణ జరపాలని కోరారని అయితే ఏకపక్షంగా తిరస్కరించారని విమర్శించారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల సమయం లో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు ఇలాంటి వ్యవహారాలు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని గానీ, కేసీఆర్ ను గానీ బలహీనపర్చలేరని నామ ధీమా వ్యక్తం చేశారు. చట్టపరంగా ఎదుర్కొంటూనే, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగు తుందని ఆయన తెలిపారు.

# మహిళా భద్రత' రోడ్డు ప్రమాదాలు

# సైబర్ క్రైమ్ పై అవగాహన



నేటి శుభోదయ - వెలుగోడు న్యూస్: నంద్యాల జిల్లా ప్రతినిధి: మహిళా భద్రత' సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్ , రహదారి ప్రమాదాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం మొదలగు వాటిపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు వెలుగోడు మండలం లో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి. ఐ సురేష్ కుమార్ రెడ్డి , ఎస్. ఐ సురేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. అలాగే సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, రోడ్డు ప్రమాదాలు మరియు ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. చిన్న వయస్సులో జరిగే బాల్యవివాహాల వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక నష్టాలపై ఉదాహరణలతో వివరించడం జరిగింది. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంత ముఖ్యమో వారికి స్పష్టంగా వివరించారు. పోలీస్ అధికారులు సూచించిన రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాటిని ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాలకు గురై జీవితం అంధకారం చేసుకోకూడదని అవగాహన కల్పించారు. పోలీస్ విభాగం తరఫున మహిళలకు ఎప్పుడు, ఎక్కడ అవసరం అయినా రక్షణ అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థులకు వివరించారు. చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 193, మాదకద్రవ్యాల దుర్వినియోగానికి సంబంధించి 1972, పై నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు అన్నారు.

# ప్రత్యర్థులవి 'సొల్లు కబుర్లు'

### మావి చేతల పనులు

### పదేళ్ల దొరల పాలనలో పేదలకు

### ఒరిగింది శూన్యం

### కమిషన్ల కక్కుర్తితో కట్టిన

### కాళేశ్వరం ఏమైందో చూడండి

### ఏదులాపురం ఎన్నికల ప్రచారంలో

### బీఆర్ఎస్ పార్టీ పై మంత్రి

### పొంగులేటి ఘాటు విమర్శలు



ఏదులాపురం మున్సిపాలిటీ, నేటి శుభోదయ ::: "ఎన్నికలు రాగానే ప్రత్యర్థులు మీ ముందుకు వచ్చి 'సొల్లు కబుర్లు' చెబుతారు. మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారు. కానీ, పదేళ్ల



అధికారంలో ఉండి పేదవాడికి ఒక ఇల్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?" అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 3, 4, 5, 6, 25వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు.

### అకౌంట్లు నింపుకోవడమే గత పాలకుల ధ్యేయం

ప్రచార సభల్లో మంత్రి పొంగులేటి పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత దొరల పాలనలో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనాటి పాలకులు తమ అకౌంట్లు నింపుకోవాలని చూశారే తప్ప, సామాన్యుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని కుమ్మరించి, కేవలం కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కళ్లముందే కూలిపోతోంది. ఇది వారి అవినీతికి నిదర్శనం కాదా?" అని ప్రశ్నించారు. రెండు సార్లు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన చరిత్ర వారిదని ఎద్దేవా చేశారు.

### చేతల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం

తాము అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే మాటను నిలబెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మేము మాటలు చెప్పేవాళ్లం కాదు. పనిచేసే వాళ్లం. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ 500లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని, ఇవే తమ ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.

### ఏదులాపురానికి కొత్త హంగులు

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని మంత్రి పునరుద్ఘాటించారు. "వచ్చే వర్షాకాలం నాటికి మున్నేరు రక్షణ గోడను పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తాం. ఎఫ్.సి.ఐ గోడౌన్ తరలింపుతో పాటు ఇక్కడ అన్ని రకాల మౌలిక



వసతులు కల్పిస్తాం. మీ కష్టం తెలిసిన మీ పెద్ద కొడుకుగా నేను మీకు అండగా ఉంటా" అని హామీ ఇచ్చారు. విపక్షాల సొల్లు కబుర్లను నమ్మకుండా, అభివృద్ధిని కాంక్షిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎంపీ వద్దిరాజు కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు

మేడారం, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని,





మేడారం సమ్మక్క,సారలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు నిఖిల్ చంద్ర,మనవళ్లు గంగుల సనవ్, గంగుల సౌరవ్ తదితరులతో కలిసి మేడారం మహాజాతర సందర్భంగా అమ్మ వార్లను దర్శించుకున్నారు.ఎంపీ రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు శనివారం తెల్లవారు జామున సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర- విజయలక్ష్మీ పుణ్య దంపతులు, వారి కూతురు గంగా భవాని, కుమారుడు నిఖిల్ చంద్ర, మనవళ్లు సౌరవ్, సనవ్ తదితరులు అమ్మ వార్లకు నిలువెత్తు బంగారం సమర్పించి తమ మొక్కు చెల్లించుకున్నారు.

### తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి : ఎంపీ వద్దిరాజు

తెలంగాణ రాష్ట్రం,ప్రజలు పాడి పంటలు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలి అని, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు




రవిచంద్ర సమ్మక్క, సారలమ్మలను వేడుకున్నారు.

### రవిచంద్ర- విజయలక్ష్మీ పుణ్య దంపతులను సత్కరించిన మంత్రి సీతక్క

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఆయన ధర్మపత్ని,ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ విజయలక్ష్మీలను ఘనంగా సన్మానించారు. కమాండ్ కంట్రోల్ సెంటరులో మంత్రి సీతక్క రవిచంద్రను శాలువాతో,ఆయన సతీమణి విజయలక్ష్మీకి చీరను బహుకరించి సత్కరించారు.అలాగే,ఆలయ కార్య నిర్వహణాధికారి వీరాస్వామి ఎంపీ రవిచంద్రకు శాలువా కప్పి, విజయలక్ష్మీకి చీరను బహుకరించి సన్మానించారు.

### మాజీ మంత్రి తలసాని కుటుంబ సభ్యులను విందుకు ఆహ్వానించిన ఎంపీ రవిచంద్ర

మేడారం మహాజాతర సందర్శనకు విచ్చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ రవిచంద్ర విందుకు ఆహ్వానించారు.రెండేళ్లకు



ఒకసారి జరిగే ఈ మహాజాతర సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు విందు ఏర్పాటు చేస్తుండడం తెలిసిందే.ఈ సందర్భంగా వద్దిరాజు కుటుంబ సభ్యులు,తలసాని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందు ఆరగించారు. అంతా కలిసి ఫోటోలు దిగారు.ఎంపీ రవిచంద్ర తన అన్న వద్దిరాజు కిషన్, తమ్ముళ్లు వద్దిరాజు వెంకటేశ్వర్లు,వద్దిరాజు శ్రీనివాస్,కుమారులు వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు నిఖిల్ చంద్ర, మిత్రుడు వెంకటేశ్వర్లు (గోల్డ్ వెంకన్న) తదితరులను తలసానికి పరిచయం చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

### ఉద్యోగ విరమణ పొందిన వారు

డి. రామయ్య (ఎస్సై) ఏ.గోపి (ఏఆర్ఎస్సై) ఏస్కె. యాకుబ్ పాషా (ఏఆర్ఎస్సై) పి.శాంతారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్) జి. వెంకన్న (హోంగార్డ్ పిఎల్ సి ) ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం,అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సుశీల్ సింగ్ , ఆర్ ఐ శ్రీశైలం,నాగుల్ మీరా పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, ఏఆర్ ఎస్ ఐ లక్ష్మణరావు ఖమ్మం జిల్లా హోం గార్డ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను, సభ్యులు సి హెచ్ నాగరాజు తదితలు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న శెట్టి

ఖమ్మం, మేడారం, నేటి శుభోదయ ::: గత 40 సంవత్సరాలుగా మేడారం అమ్మవార్లను దర్శించుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు. కొలువై ఉన్న సమ్మక్క సారక్క అమ్మ వార్ల ని దర్శించుకుని శనివారం మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగిన మేడారం జాతరను దర్శించుకున్న కోట్లాది ప్రజలకు అధికారులకు నిరంతరం కృషి చేసిన సిబ్బందికి కలకాలం సుఖశాంతులు కలగాలని ఆ వనదేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# ఘనంగా ఉద్యోగుల సంఘం క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం



రంపచోడవరం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విశ్రాంతి ఉద్యోగులు, టీచర్స్, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కేతా శ్రీనివాస అన్నారు. శనివారం రాష్ట్ర కో-చైర్మన్ డ్వామా ఎపిడి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో జేఏసీ రాష్ట్ర నాయకులు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ రాజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఉద్యోగ సంఘం క్యాలెండర్ ను జేఏసీ ప్రతినిధుల కోరిక మేరకు పిఓ ఆవిష్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కేతా శ్రీనివాస మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో ఆదివాసీల సంక్షేమానికి, గిరిజన ప్రాంత అభివృద్ధికి ఉద్యోగ జేఏసీ కృషి చేస్తుందని అన్నారు. త్వరలో నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాలో నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని అధ్యక్షులు కేతా శ్రీనివాస అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు బోండ్ల వరప్రసాద్, వెంకటేశ్వరావు, బి.హెచ్ మహాల్సక్ష్మి, డి.వి.బిఎస్.ఎన్ మూర్తి, అడ్వకేట్ చింతపర్తి రాంబాబు, బండారు శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 58 మంది బాలకార్మికులకు విముక్తి : ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని,నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు.ఇందులో 09 మంది బాలికలు ఉండగా 49 మంది బాలురు ఉన్నారు.ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -XII బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 నకు గానీ 1098కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ స్మైల్ -XII నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు.ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలునిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము,ఆరెఎస్సై రమాదేవి,ఎస్సైలు విజయ,సతీష్,శ్రావణ్,రాఘవయ్య, సమ్మిరెడ్డి,లక్ష్మణ్,ఏఎస్సై నాగయ్య,పీసీలు మల్లికాంబ,రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ముగిసిన సీఎం కప్ క్రీడోత్సవాలు

### విజేతలకు బహుమతి ప్రధానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత మూడు రోజులుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సీఎం కప్ క్రీడల్లో భాగంగా చివరి రోజు ఫుట్ బాల్ , అథ్లెటిక్స్ విజేతలకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా, డివైస్ ఓ సునీల్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, మండల విద్యాశాఖ అధికారిని శైలజలక్ష్మి, టూ టౌన్ సిఐ బాలకృష్ణ, అథ్లెటిక్స్ కోచ్ గౌస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారని ఖమ్మం కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యని కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలియజేశారు. విజేతలు ఫుట్బాల్ గర్ల్స్ విన్నర్స్ జెడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు రన్నర్స్ జిహెచ్ఎస్ ఇందిరానగర్, ఫుట్బాల్



బాయ్స్ విన్నెర్స్ న్యూ విజన్ స్కూల్ రన్నర్స్ స్టేడియం టీం, ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అఫీషియల్స్ పారిజాత, లాలయ్య, నాగుల మీద, రాము, రోజా, విజయకుమారి, సంపత్, నాగప్రసాద్, మల్లయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, రజిత, సిఎం కప్ కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, కోచ్ నోహెల్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొని విజయవంతం చేశారని వారు తెలియజేశారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ కు దరఖాస్తులు గడువు పొడిగింపు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం(కొత్తగూడెం) జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, దివ్యాంగుల నిరుద్యోగులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 నెలలు పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 30.01.2026 నుంచి 22.02.2026 వరకు గడువు పొడగించారు. పూర్తి వివరాలకు http://tsstudycircle.co.in/ వెబ్ సైట్ సంప్రదించగలరు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయును. అర్హులైన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఖమ్మం జిల్లా కేంద్ర లో గల స్టడీ సర్కిల్ లో నిష్ణాతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో పాటు కాస్మోటిక్ ఛార్జీలు, మరియు బుక్ ఫండ్ ఇవ్వబడుతుంది. దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో మాత్రమే స్వీకరించబడతాయి ఈ సదవకాశాన్ని ఖమ్మం జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఖమ్మం జిల్లా సంచాలకులు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాలకు 9866726277 7981988667 సంప్రదించండి అని తెలిపారు.

## అతి రుద్ర మహాయజ్ఞ కార్యక్రమం లో పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 31 జనవరి : వికారాబాద్ పట్టణంలో ఘనంగా జరుగుతున్న అతిరుద్ర మహాయాగం పూజా కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మహాయాగం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, అతిరుద్ర మహాయాగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తెలంగాణ మైనారిటీ సొసైటీల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఐఐటీ, నీట్, క్లాట్) ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 14న




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ మైనారిటీ సొసైటీల సెంటర్ ఆఫ్ ఎక్సిలెన్స్ నందు ఐఐటీ, నీట్, క్లాట్ ప్రవేశాల కొరకు నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ఎంట్రన్స్ పరీక్ష ఫిబ్రవరి 14న జరుగుతుంది అని ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 5వ తేదీ వరకు మైనారిటీ సొసైటీ అధికారిక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లోదరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ బాలికల కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖమ్మం, కొత్తగూడెం విద్యార్థినుల కొరకు ఖమ్మం రాపర్తి నగర్ నందు గల ఖమ్మం బాలికలు 1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో ఉచితంగా నాణ్యమైన బోధన, డిజిటల్ క్లాసులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఐఐటీ – జేఈఈ, నీట్ కోచింగ్, వసతి, భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. మరిన్ని వివరాల కోసం రాపర్తి నగర్ కాలేజీ నందు గానీ 9154365017 నంబర్ నందు గానీ సంప్రదించి ఈ సువర్ణవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### సామాజిక ఉద్యమాల్లో కెవిపిఎస్ అగ్రగామి
### మహనీయుల చిత్ర పటాలతో
### కెవిపిఎస్ క్యాలండర్ ఆవిష్కరణ



ఖమ్మం,నేటి శుభోదయ ::: మహనీయుల ఆదర్శాలను నేటితరం ఆచరించాలని, వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపులోని మంచికంటి ఫంక్షన్ హాలులో సామాజిక ఉద్యమ మహనీయుల చిత్ర పటాలతో కూడిన కెవిపిఎస్ 2026 సంవత్సరం క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 28 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో కెవిపిఎస్ తన ప్రత్యేకతను చాటుకుందని అగ్రగామిగా నిలిచి ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. కుల వివక్ష అంటరానితనంపై ప్రభుత్వంతో పోరాడి చట్టాలు సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. కెవిపిఎస్ రాష్ట్రంలో అణగారిన వర్గాల పక్షాన నికరంగా నిలబడు తున్నటువంటి సంస్థగా పేరుగాంచిందన్నారు. కేవీపీఎస్ కార్యకర్తలు రాజీలేని పోరాటాలు నిర్మిస్తూ దళితుల పక్షపాత్రులుగా నిలుస్తున్నారని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు దళితులకు ఇంకా దక్కాల్సి ఉందని చెప్పారు. కెవిపిఎస్ సంఘం సామాజిక ఉద్యమ ప్రస్థానంలో ఒక వేగుచుక్క లాగా నిలిచిందన్నారు. దేశంలో రాష్ట్రంలో నేటికీ దళితులు సామాజిక పీడన ఆర్థిక దోపిడిని అనుభవిస్తున్నారని, వారి విముక్తి కోసం జరిగే పోరాటాలలో కేవిపిఎస్ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. మహనీయుల చిత్రపటాలతో క్యాలెండర్ ను ముద్రించామని చెప్పారు. క్యాలెండర్ ముద్రణకు సహకరించిన శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, నకరికంటి చిరంజీవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నవీన్ రెడ్డి, కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, టాప్రా జిల్లా అధ్యక్షులు టి. గోపీచంద్, నాయకులు జె వెంకన్న బాబు, కర్లకుంట నరేష్, పి. లత, సుభాష్, ఏ ఎం రెడ్డి, ఆరెంపుల ఉప్పలయ్య, వరకుమార్, ఉపేందర్, ఆంతోటి రవి కుమార్, ఎస్ రాజు, కొత్తూరు కృష్ణమూర్తి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో కష్ట పడితే దేనినైనా సాధించవచ్చు

### ఆర్జేసి జూనియర్ కళాశాల
### చైర్మన్ గుండాల కృష్ణ
### వేడుకగా ఫ్రెషర్స్ డే
### ఆట,పాట లతో అలరించిన విద్యార్థులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: జీవితంలో విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం కష్టపడితే దేనినైనా సాధించవచ్చు అని ఆర్జేసి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు.స్థానిక ట్రంక్



రోడ్ ప్రాంతంలోని ఆర్జేసి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమం విద్యార్థుల ఆట,పాట లతో వారి కేరింతల నడుమ శనివారం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన డ్యాన్సులతో పాటు సోలో,బ్రేక్,క్లాసికల్ డ్యాన్సులు చూపరులను ఆకట్టుకున్నాయి. తొలుత ఈ కార్యక్రమానికి అతిథి గా హాజరైన కృష్ణ కళాశాల అధ్యాపకులతో



కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గత 23 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఆర్జేసి జూనియర్ కళాశాల తన ప్రస్థానంలో అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశాల కు చెందిన అనేక మంది విద్యార్థులు సైంటిస్టు, విద్యా, కళా,క్రీడా, వ్యాపార,రాజకీయ, ప్రభుత్వ ఉద్యోగ రంగాలలో స్థిర పడి ఉన్నారని తెలిపారు.దీనితో పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఆర్జేసిదేనన్నారు. డిగ్రీ స్థాయి లో బహుళ జాతి కంపెనీల్లో ప్లేస్మెంట్ లు సాధించిన ఘనత కూడా తమ కళాశాలకే దక్కుతుందన్నారు.ఇప్పటి వరకు కళాశాల విద్యార్థులు సాగించిన విజయ పరంపరను ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా కొనసాగించాలని సూచించారు.దీనికి విద్యార్థులు నిరంతరం కళాశాలకు హాజరవుతూ ఉపాధ్యాయులు చెప్పినదాన్ని అర్థం చేసుకుని ప్రణాళిక ప్రకారం కష్టపడితే సాధించ వచ్చున్నారు.నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని,ఆదిశ లోనే ఇప్పటి వరకు తమ విద్యార్థులు నడుచుకున్నారని,ప్రస్తుత సంవత్సరం



విద్యార్థులు కూడా అవిధంగా ముందుకు సాగుతూ తల్లిదండ్రుల కలల ను నెరవేర్చాలని,తద్వారా మీకు పాఠాలు చెప్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం ఈ విద్యా సంవత్సరం పలు విభాగాలలో, పరీక్షలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు, తెలుగు అధ్యాపకులు నరేష్ ఆధ్వర్యం లో తెలుగులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. చివరగా కార్యక్రమానికి అతిధి గా విచ్చేసిన కృష్ణను కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి. ఐ.టి.కళాశాల డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్,ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జీ టి.ఉపేందర్ ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య లతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాల ఉపకులపతి సైఫాబాద్ కమ్యూనిటీ కళాశాలలో సమావేశం

### శాటిలైట్ ఆధారిత పంటల విస్తీర్ణం లెక్కింపుపై ప్రభుత్వానికి నివేదిక వ్యవసాయ యూనివర్సిటీ.
### మొత్తం సాగు విస్తీర్ణంలో 8-12శాతం తక్కువ నమోదు అవుతున్న పంట విస్తీర్ణం
### సుమారు పదివేల రెవెన్యూ గ్రామాల్లో పంటల విస్తీర్ణం లెక్కింపు పూర్తి.
### ఫిబ్రవరి 6వ తేదీన ప్రభుత్వానికి నివేదిక



రాజేంద్ర నగర్,జనవరి 31(నేటి శుభోదయ):ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గత ఏడాది అధునాతన డిజిటల్ వ్యవసాయ,సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి అందులో భాగంగా అగ్రి రోబోటిక్స్ ప్రయోగశాలతో పాటు రిమోట్ సెన్సింగ్,జిఐఎస్ ప్రయోగశాల కూడా అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన సంగతి విధితమే.గత కొన్ని మాసాలుగా శాటిలైట్ చిత్రాల ఆధారంగా ప్రతి గ్రామంలోని సర్వే నంబర్ వారిగా పంటల విస్తీర్ణాన్ని కచ్చితంగా లెక్కించే ఒక వినూత్న పథకాన్ని స్విట్జర్ ల్యాండ్ లోని ప్రపంచ ప్రఖ్యాత శాటిలైట్ చిత్రాల విశ్లేష సంస్థ అయినా సర్మప్ తో ఒప్పందం చేసుకొని ప్రారంభించారు.ఈ వినూత్న సాంకేతిక ప్రాజెక్ట్ ఫలితాలని వ్యవసాయ గ్రామస్థాయి సిబ్బంది పరిశీలించినప్పుడు సుమారు 90శాతం వరకు కచ్చితంగా ఉన్నట్లు తేలింది.రాష్ట్రంలోని మొత్తం రెవిన్యూ గ్రామాలలో సుమారు 870 గ్రామాల మ్యాపులు లభ్యం కానందున వాటిని మినహాయించి మిగతా అన్ని రెవిన్యూ గ్రామాలలో శాటిలైట్ ఆధారిత పంట లెక్కింపు పూర్తి చేసింది.ప్రాథమిక ఫలితాల ప్రకారం సరాసరిగా మొత్తం సాగు యోగ్యమైన విస్తీర్ణంతో పోలిస్తే వాస్తవంగా పంటలు వేసిన విస్తీర్ణం 8-12శాతం వరకు తక్కువగా ఉన్నట్లు తేలింది.అన్ని జిల్లాలకు సంబంధించిన ఈ పంటల విస్తీర్ణం లెక్కింపునకు సంబంధించిన పూర్తి నివేదికను ఫిబ్రవరి 6వ తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అందజేయున్నట్లు పిజెటిఏయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వెల్లడించారు.ఈ లెక్కింపు వల్ల ప్రయోజనాలు.. పంటల భీమా అమలులో నష్టపోయిన ప్రతి రైతుకు భీమా పరిహారం అందించే అవకాశం ఉంటుందన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కొనుగోలులో పారదర్శకతతో పాటు సకాలంలో అమలు చేసే వీలు ఉంటుందన్నారు.ఇతర ప్రభుత్వ పథకాల అమలులో అర్హత కల ప్రతి రైతుకి పథకాలు చేరే విధంగా ఉపయోగపడుతుందన్నారు.

## ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తాం....

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు ...




నేటి శుభోదయ : చిత్తూరు జిల్లానగిరి మండలంలోని బీరకుప్పం పంచాయతీలో పనిచేయు ఉపాధి హామీ కూలీలతో సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం నగరి నియోజకవర్గం కార్యదర్శి సుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామ నాయుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిదంగా కొనసాగించాలని అనేక పోరాటాలు నిర్వహించి వామపక్షాలు , వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్పొరేట్ ల ప్రయోజనం కోసమే బిజెపి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి మార్పు చేసిందని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని సమూలంగా మార్పు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం 40 శాతం భారం మోపిందని, క్రమంగా కేంద్రం తన బాధ్యతలనుండి తప్పుకుంటుందని విమర్శించారు. వామపక్షాలు పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాధి హామీ చట్టం, పనులు లేని కార్మిక కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అటువంటి చట్టాన్ని బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా నిర్వీర్యం చేయడం దుర్మార్గం అన్నారు.జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ జి రాం జీ పేరిట కొత్త పథకాన్ని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించారు. అయితే రాష్ట్రంలో ఉన్న పాలకులు దీనిని ప్రశ్నించకపోవడం దారుణం అన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాల ద్వారా పాలకుల మెడలు వంచి తమ హక్కులు సాధించుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కేంద్రంలో నూతనంగా తీసుకొచ్చిన విబి జి రాం జీ పథకానికి కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులు కేటాయిస్తే కొత్త పథకం ప్రభావం వలన ఇప్పటికే అప్పులలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై మరింత భారం పడి పథకం అమలు భారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న పాలకులు కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం కూటమి నాయకుల నిస్సహాయతను తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యధావిధిగా ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించకపోతే భవిష్యత్తులో బికేఎంయు ఆధ్వర్యంలో సాగించే పోరాటంలో సిపిఐ ప్రత్యక్షంగా పాల్గొంటుందని హెచ్చరించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు,200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు శివారెడ్డి సిపిఐ పార్టీ పట్టణ నాయకులు వేలన్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం పార్టీ నాయకులు భాష ఏఐటియుసి నాయకులు రాజేంద్ర ఉపాధి హామీ పథకం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి శనివారం తో పదవీ విరమణ పొందిన ఒక ఏఎస్సై,ఒక ఏఆర్ఎస్సై ను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 43 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై మంచా నాయక్ ను,41 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్సై సూర్యనారాయణ లు శనివారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచు కున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ





పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో షూట్ లో మోహన్ కి బహుమతి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వాసి ఐ మార్క్ జగన్ ఆధ్వర్యంలో మోతుగూడెంలో మూడు రోజులు జరిగిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ వర్క్ షాప్ లో నిర్వహించిన స్పాట్ కాంపిటీషన్ నందు



ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన మోహన్ ఎం క్లాక్స్ కి ట్రెడిషనల్ నందు కన్సలేషన్ బహుమతి పొందారు. విశాఖపట్నం చెందిన ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ బి కే అగ్రవాల్, ఖమ్మం పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్ సిఎన్ సి శ్రీనివాసరావు, వర్క్ షాప్ నిర్వాహకులు జగన్ ఆధ్వర్యంలో ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని మెళుకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవహరించిన రవికుమార్ (తెనాలి), ప్రసాద్ (విజయవాడ) లకు 15 మందికి మూడు విభాగాల్లో అవార్డులు, భద్రాచలం చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్కే షరీఫ్ మెమోరియల్ అవార్డును జడ్జిమెంట్ చేశారు. ఈ అవార్డు కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన వెంకట్ , కోశాధికారి తిరుపతిరావు లు పాల్గొని అవార్డు గెలిచిన అభ్యర్థులకు సర్టిఫికేట్ అందజేశారు.

## మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలు వలన ప్రజావాణి కార్యక్రమం రద్దు



### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 31: రంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల వీరలంక పల్లి నందు మిగులు ఖాళీల భర్తీ కొరకు ప్రవేశ పరీక్ష ఆహ్వానము



నేటిశుభోదయ-గోకవరం. : మండలంలోని విరలంకపల్లి గ్రామంలో2026-2027 విద్యా సంవత్సరానికి గాను, తూర్పుగోదావరి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5 తరగతి ఒ జూనియర్ ఇంటర్మీడియట్ మరియు 6 తరగతి నుండి 10 తరగతి వరకు ఉన్న ఖాళీలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించబడుతుందని, విద్యా విధానం- పూర్తిగా ఉచిత నివాస విద్య అని ప్రిన్సిపల్ ఎం జ్యోత్స్న సుజ్ఞానవల్లి తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తెలియపరచిన విధంగా ప్రవేశ పరీక్షకు హాజరవాల్సిందిగా కోరారు. అర్హతలు. బాలికలకు మాత్రమే ప్రవేశం, ప్రధానంగా ఎస్సీ / ఎస్టీ /బీసీ/ ఇతర వర్గాలకు తల్లిదండ్రుల ఆదాయ పరిమితులు వర్తిస్తాయి ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక చేయబడుతుందని తెలిపారు.

## ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన

### ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లోడబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను" 1,80,000 " రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన ఉమా శంకర్ 35 సం: హేమలత 35 సం: లను , వైజాగ్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ డి.ఎస్పీ, ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ ప్రసాద్ ,అఫ్సనా పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ప్రజల నడకకు సౌకర్యం, భద్రత గా ఫుట్ పాత్ లు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**వికలాంగులు, వృద్ధులు, చిన్న పిల్లలకు అనుకూలంగా రూపొందించాలి**

**ఫుట్‌పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి**

**ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ గ్రానైట్ టైల్స్ ఏర్పాటు పనుల డిజైన్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఆధునిక మౌలిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, ఆరోగ్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల



పురోగతిని శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసర ప్రాంతం నుండి చేపట్టనున్న ఫుట్‌పాత్ పై వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసే పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్దులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగర అభివృద్ధి అనేది కేవలం రోడ్లు, భవనాల నిర్మాణంతోనే కాకుండా ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే మౌలిక వసతులతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లు నడక ద్వారా ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా గ్రానైట్ రాళ్లతో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. లైట్ గ్రే రంగులో గ్రానైట్ రాళ్లు ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉపయోగపడతాయని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, వాహనాలపై ఆధారపడకుండా నడకకు అనుకూలమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా కాలుష్యం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ యాకుబ్ అలీ, ఖమ్మం గ్రానైట్ యాజమాన్యాలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దత్త క్రియాయోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**జయలక్ష్మి పురం బొమ్మ పర్తిలో ముగిసిన దత్త క్రియ యోగ తరగతులు**

**దత్త క్రియ యోగసర్టిఫికెట్లు ప్రదానం**

**నేడు బొమ్మపర్తి లో జయలక్ష్మి మాత ఆరాధనోత్సవం**

**దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ**



అనంతపురం, నేటి శుభోదయ ::: ఆధునిక ప్రపంచంలో ప్రజలందరూ క్షేమంగాఆరోగ్యంగా ఉండాలంటే దత్త క్రియ యోగ చేయడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రతి మనిషి ప్రతిరోజు ప్రతినిత్యం యోగా సాధన ద్వారా మంచి జరుగుతుందని ఆరోగ్యంగా ఉంటారని అలా జరగాలన్న లక్ష్యంతోనే దత్త పీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురంలో దత్త క్రియాయోగ తరగతులను నిర్వహించడం జరిగిందని దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. తల్లికి మించిన దైవం లేదని తాను జయలక్ష్మి మాత ఆశీర్వాదం వల్లనే ఆమె అద్భుతమైన శివ భక్తురాలు



కావడం వల్ల ఆ మహిమలతో తనకు ఈ శక్తి లభించిందని అమ్మవారిని స్వామీజీ గుర్తు చేసుకున్నారు. తన శక్తి అంతా తన తల్లి జయలక్ష్మి మాతాదే అని అన్నారు. రాప్తాడు మండలం బొమ్మపర్తి జయలక్ష్మి పురం గ్రామంలో దత్త పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న దత్త క్రియాయోగ తరగతులు ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దత్తపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రపంచ శాంతి ఆరోగ్యం కొరకు గత 40 సంవత్సరాలకు పైగా దత్త పీఠం ఆధ్వర్యంలో దత్తక్రియ యోగా తరగతులను నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈ ఏడాది జయలక్ష్మి పురంలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి అనేకమంది దత్తక్రియ యోగా తరగతుల్లో పాల్గొన్నారు అని స్వామీజీ అన్నారు. ఇందులో ట్రైనింగ్ తీసుకున్నవారు ఆయా జిల్లాలలో ఆయా ప్రాంతాలలో నిత్యం దత్తక్రియ యోగా తరగతులు నిర్వహిస్తూ ప్రజల్ని పెద్ద ఎత్తున ఆరోగ్యవంతులు చేయడానికి యోగా తరగతులు నిర్వహించాలన్నదే దత్త పీఠం లక్ష్యమని, అందుకోసమే తరగతులు నిర్వహించామని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. దత్త పీఠం ఆధ్వర్యంలో జయలక్ష్మి పురం అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గత రెండు రోజులు క్రితం దాదాపుగా 40 ఎకరాల్లో పైగా ఆయుర్వేదిక్ మొక్కలను నాటడం జరిగిందని శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవులందరికీ మంచి చేయాలన్న లక్ష్యంతో ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకురావాలన్న లక్ష్యంతో దత్త పీఠం పనిచేస్తుందని అన్ని వర్గాల ప్రజలు క్షేమం కోసం, రైతుల క్షేమం కోసం యాగాలు పూజలు నిత్యం నిర్వహిస్తానే ఉంటామని అమ్మ జయలక్ష్మి పురం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని శ్రీ స్వామీజీ అన్నారు. దత్త క్రియా తరగతులు మూడు రోజులు ముగిసిన సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి దత్తపీఠం ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం స్వామీజీ దత్త క్రియాయోగ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు.



### నేడు జయలక్ష్మి ఆరాధనోత్సవాలు బొమ్మ పర్తి లో : శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

తన మాతృమూర్తి అమ్మ జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు నేడు బొమ్మ పరిధిలో జయలక్ష్మి పురం లో నిర్వహించడం జరుగుతుందని పేద ప్రజలందరికీ అన్నదానం, వస్త్రదానం అమ్మ జయలక్ష్మి మాత పేరు మీద ప్రతి ఏడాది నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా నిర్వహించడం జరుగుతుందని శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. తల్లికి మించిన దైవం లేదని అమ్మ దీవెనలతోనే అమ్మ శివ భక్తురాలని అమ్మ ఇచ్చిన శక్తితోనే నేను గణపతి సచ్చిదానంద స్వామీజీగా అవతరించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అని అమ్మను నిత్యం ఆరాధించడం ద్వారా ప్రతి ఒక్క మనిషిలో మానవత్వము సేవా గుణం అలవర్చుకోవాలని అదే దత్త పీఠం లక్ష్యమని ఆ విధంగా పనిచేయడం జరుగుతుందని శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. నేటి ఉదయం జయలక్ష్మి మాత ఆరాధన ఉత్సవాలు, సాయంత్రం రథయాత్ర జయలక్ష్మి మాత తెప్పోత్సవం కార్యక్రమం మొదటిసారిగా బొమ్మ పరిధిలో ప్రారంభిస్తున్నామని ఇది ప్రతి ఏడాది ఈ సంవత్సరం నుంచి జరుగుతుందని శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దత్త పీఠం మైసూర్ ప్రతినిధి శ్రీనాథ్ అనంతపురం దత్త మందిరం ట్రస్ట్ సభ్యులు కాశి నారాయణ శర్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున దత్త భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం స్వామీజీ భక్తులందరికీ దర్శనమిచ్చి ఆశీర్వదించారు. నేటితో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనంతపురం జిల్లా పర్యటన ముగుస్తుంది. జయలక్ష్మి ఆరాధన అనంతరం స్వామీజీ బయలుదేరి వెళ్లిపోతారు.

## క్రీడలతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్.



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఆటల్లో గెలుపు, ఓటములు సహజమేనని ఏన్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ అన్నారు. మండల కేంద్రమైన ఏన్కూరు గురుకుల పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్ స్థాయి క్రీడా పోటీల విజేతలకు శనివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను క్రీడల్లో ప్రతిభను కనపరిచేందుకే సీఎం కప్ ఆటలను నిర్వహించి విద్యార్థిని,విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని ఆయన




అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థిని, విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని ఆయన అన్నారు. కబడ్డీ పోటీల్లో గంగుల నాచారం గ్రామ విద్యార్థులు మొదటి బహుమతి అనుకున్నారు. రెండో బహుమతి బురద రాఘవాపురం విద్యార్థులు గెలుపొందారు. వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గంగుల నాచారం విజేతలు అందుకోగా, రెండవ బహుమతి ఏన్కూరు విద్యార్థులు అందుకున్నారు. ఖోఖో మొదటి బహుమతి ఏన్కూరు విద్యార్థులు, రెండవ బహుమతి గంగుల నాచారం, 800 మీటర్ల రన్నింగ్ కాంబినేషన్లో జన్నారం విద్యార్థి గెలుపొందగా, రెండవ బహుమతి బురద రాఘవపురం విద్యార్థి అందుకున్నారు. 1500 మీటర్ల రన్నింగ్ లో మొదటి బహుమతి టిఎల్ పేట విద్యార్థి, రెండవ బహుమతి ఏన్కూరు విద్యార్థి అందుకున్నారు. లాంగ్ జంప్ లో మొదటి బహుమతి ఏన్కూర్ విద్యార్థి, రెండవ బహుమతి తూతక లింగన్నపేట విద్యార్థి గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్ బహుమతులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ కబడ్డీ ఆటలో ప్రతిభ కనపరచినందుకు ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నాగిరెడ్డి, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు , జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసుదేవి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మ నాయక్, గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణ,పి ఈ టీ లు రమేష్ ,నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, రేపల్లెవాడ సర్పంచ్ సురేష్ నాయక్, నాయకులు వీరు నాయక్, నిమ్మల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అలియాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి



శామీర్‌పేట, జనవరి 31:**(నేటి శుభోదయ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలు మాత్రం అమలుకావడం లేదన్న విమర్శలు రోజురోజుకు బలపడుతున్నాయి. అలియాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. మాటలకే పరిమితమైన పాలన, హామీల అమలులో నిర్లక్ష్యం ప్రజలను తీవ్రంగా నిరాశకు గురిచేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి శాసనసభ్యులు, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. లాల్‌గడి మలక్‌పేట్, అలియాబాద్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ, గత బీఆర్ఎస్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను పోల్చి చూపించారు. లాల్‌గడి మలక్‌పేట్ వార్డు నెం.6లో తలారి కృష్ణ, వార్డు నెం.14లో బండి శ్యామల రవి, వార్డు నెం.15లో నేమూరి ఇందిరా, మల్లికార్జున్ గౌడ్‌లకు, అలాగే అలియాబాద్ వార్డు నెం.9లో యమునా శ్యామ్, వార్డు నెం.17లో మధుసూదన్ రెడ్డి, వార్డు నెం.19లో కుమార్ యాదవ్‌లకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి గందరగోళ పాలనకు పాల్పడుతోందని విమర్శించారు. గతంలో రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు కనిపించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పథకాల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొందని, ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదన్న భావన ఏర్పడుతోందన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనకడుగు వేస్తోందని, మున్సిపల్ స్థాయిలో కూడా నిధుల కొరత, పనుల నిలిచిపోవడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. అలియాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే అనుభవం, స్పష్టమైన దిశ ఉన్న బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వారు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన మళ్లీ రావాలన్న డిమాండ్ ప్రచారంలో స్పష్టంగా వినిపించింది.

## అలియాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులకు ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు.....

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో విస్తృత ప్రచారం.....



శామీర్ పేట, జనవరి 31:**(నేటి శుభోదయ):** అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కౌన్సిలర్ అభ్యర్థులకు తెలంగాణ ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు లభించింది. మల్కాజ్‌గిరి శాసనసభ్యులు, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో ఉద్యమకారులు బీఆర్ఎస్ అభ్యర్థుల తరఫున నిలబడుతున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటా వెళ్లి ప్రజలను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా అలియాబాద్ ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఎమ్మెల్యే నాయకత్వం, ప్రజల పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, అభివృద్ధి దృక్పథానికి ఆకర్షితులై బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమంలో పోషించిన కీలక పాత్ర, రాష్ట్ర సాధన అనంతరం అమలు చేసిన సంక్షేమ పథకాలు తమ నిర్ణయానికి ప్రధాన కారణమని ఉద్యమకారులు తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కే తమ మద్దతు కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, తాళ్ల జగదీష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, బాల్ రెడ్డి, గౌస్ బాషా, ఇమ్రాన్, నగేష్, ప్రభాకర్ రెడ్డి, చారి, దిలీప్, మల్లేష్, స్వామి పాల్గొన్నారు. అలాగే మాజీ జెడ్పిటిసి అనిత లాలయ్య, వంగ వెంకట్ రెడ్డి తదితరులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. 31ఎస్ ఎమ్ పి టి 3 కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతు పలికిన ఉద్యమకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తోపాటు స్థానిక టిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి తదితరులు

## బిఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు



నేటి శుభోదయ వికారాబాద్ 31 జనవరి : వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన గుడ్ల బాలయ్య అల్లుడు గుడ్ల అశోక్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ గుడ్ల అశోక్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలపై విశ్వాసంతోనే పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. గుడ్ల అశోక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం, పార్టీ విధానాలపై నమ్మకంతోనే తాము పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చేరికలను విజయవంతం చేశారు.

## "నీళ్లే లేవు... మాటలే మిగిలాయి".....

### అలియాబాద్ 8వ వార్డులో కాంగ్రెస్ పాలనపై ప్రజాగ్రహం.....



శామీర్ పేట, జనవరి 31:**(నేటి శుభోదయ):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలకు అలియాబాద్ ప్రజలు విసిగిపోయారని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జె. కె. సాయి గౌడ్ ఆరోపించారు. శనివారం అలియాబాద్ బిఆర్ఎస్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బండి లక్ష్మి వెంకట్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం జోరుగా కొనసాగించారు. వార్డు నాయకులు జే.కె. సాయి గౌడ్, జి.కె. శ్రీను, శంకర్ రావు, రాజేష్, రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అలియాబాద్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. మంచినీటి సరఫరా లేక ప్రజలు 'అన్నమో రామ' అంటూ లబోదిబో అంటున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, అనుభవం ఉన్న నాయకత్వమే 8వ వార్డు అభివృద్ధికి అవసరమని వివరించారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 31ఎస్ ఎమ్ పి టి 5 అలియాబాద్ ఎనిమిదవ వార్డులో విస్తృత ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెకె సాయి గౌడ్,శంకర్రావు తదితరులు

# ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### ప్రాధాన్యత పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులతో దళిత బంధు, మెప్మా, సోలార్ పవర్ ప్లాంట్స్, టూరిజం, భూసేకరణ, ఇందిరా మహిళా డైరీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, అక్షయపాత్ర, ప్రభుత్వ కళాశాలల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యత క్రమంలో చేపట్టే పనులు వ్యక్తిగత శ్రద్ధతో త్వరితగతిన పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు.దళిత బంధు యూనిట్ల పెండింగ్ విడుదల పూర్తి చేయాలన్నారు. డైవర్ట్ అయిన యూనిట్ల విషయంలో చర్యలు వేగవంతం చేయాలన్నారు. మధిర నియోజకవర్గంలో మెప్మా కార్యకలాపాలు చేపట్టాలన్నారు. క్రొత్తగా 200 పట్టణ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుకు, 2000 మంది క్రొత్త సభ్యులను చేర్పుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర లో శిక్షణా కేంద్రం ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. బల్క్ గా యూనిట్ల తయారీకి ఏజన్సీ తో టై అప్ చేయాలన్నారు. వీక్లి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. ఎర్రుపాలెం మండలం రాజుపాలెం, కల్లూరు మండలం చిన్న కోరుకోండి లలో ఏర్పాటుచేస్తున్న ఒక మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. మహిళా దినోత్సవం మార్చి 8 లోపు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ పనులు వేగవంతం చేయాలన్నారు. జమలాపురం పర్యాటక అభివృద్ధి పనుల్లో చైన్ లింక్ ఫెన్సింగ్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, సెక్యూరిటీ క్యాబిన్, టికెట్ కౌంటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా, అడ్వాంచర్ పార్క్ పనులు పూర్తి చేయాలన్నారు. బౌద్ధస్తూపం పనులు వేగవంతం చేయా లన్నారు. స్తూపం వద్ద పనులతోపాటు, పర్యాటకుల ఆకర్షణకు



బాలసముద్రం చెరువులో బోటింగ్, బండ్ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. మెడిటేషన్ కేంద్రంతో బౌద్ధ స్థూపాన్ని చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. గుర్రాలపాడు అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కమర్షియల్ కాంప్లెక్స్, హెల్త్ సబ్ సెంటర్, చెల్డ్రన్స్ పార్క్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. హరిత హోటల్ నిర్మాణానికి స్థల గుర్తింపు చేయాలన్నారు. రాయపట్నం హై లెవల్ బ్రిడ్జ్, మధిర ఓఆర్ఆర్ లకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. వైరా డంపింగ్ యార్డ్ కు కావాల్సిన స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళా డెయిరీ ఏర్పాటుకు ఇంకనూ చేపట్టాల్సిన చర్యలను వేగం చేయాలన్నారు. పాల ధర ఎక్కువ వచ్చేలా హెరిటేజ్, మదర్, అమూల్ డెయిరీలను సంప్రదించాలన్నారు. మరో విడత గేదెల కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇజివిస్ లో క్యాటిల్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. బిఎంసియు ల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. తెలంగాణ మాడల్ స్కూళ్ల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. స్కూళ్ల నమూనా, ఖర్చు వివరాలతో ప్రణాళిక చేయాలన్నారు. 12 స్కూళ్ల అభివృద్ధి లో భాగంగా స్కూళ్లలో స్థలం లభ్యత, చేపట్టాల్సిన సౌకర్యాలపై నివేదిక సమర్పించాలన్నారు. అక్షయపాత్ర ద్వారా హైజనిక్ ఫుడ్ అందుతుందని కలెక్టర్ అన్నారు. సెంట్రలైజ్ కిచెన్ ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలన్నారు. మధిర డిగ్రీ కళాశాల, సిరిపురం ఐటిఐ , సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధిర జూనియర్ కళాశాల, బనిగండ్లపాడు జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. కళాశాల ల మరమ్మతులకు మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. వైరా, సత్తుపల్లి, పాలేరు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో మంజూరైన వీటిలో, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిగతా చోట పురోగతిలో ఉన్న పనుల్లో వేగం పెంచాలని, పూర్తయిన పనుల రికార్డులు నమోదుచేసి, బిల్లుల చెల్లింపుకు వెంట వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. కెజిబివి స్కూళ్ల పెయింటింగ్ చేయాలన్నారు. ప్రాధాన్యత పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేస్తూ, రోజువారీ పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిఇఓ చైతన్య జైని, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, డిఆర్డీవో శ్రీరామ్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఈలో ఘనంగా సంస్కృతి--2కె26......

### సెలబ్రిటీ అతిథులతో ముగిసిన జాతీయ మేనేజ్‌మెంట్ ఫెస్ట్.......




శామీర్‌పేట, జనవరి 31:**(నేటి శుభోదయ):** దేశంలోని ప్రముఖ బీ--స్కూళ్లలో ఒకటైన ఇనిస్ట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ (ఐపీఈ) ఆధ్వర్యంలో శామీర్‌పేట క్యాంపస్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్ట్ 'సంస్కృతి--2కె26' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా పలు మేనేజ్‌మెంట్ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోటీల్లో ప్రతిభ చాటారు. సంస్కృతి--2కె26 ముగింపు కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు కమల్ కామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు నటుడు, గాయకుడు, దర్శకుడు ప్రణవ్ కౌశిక్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తమ వృత్తి జీవిత అనుభవాలను పంచుకుంటూ, సృజనాత్మకత, పట్టుదల, మార్పులకు




అనుగుణంగా ముందుకు సాగడమే విజయానికి మార్గమని వారు సూచించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ, పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన మేనేజర్లను తీర్చిదిద్దడమే ఐపీఈ లక్ష్యమని తెలిపారు. అనుభవాత్మక విద్య, నాయకత్వ వికాసం, పరిశ్రమలతో నిరంతర అనుసంధానం ద్వారా విద్యార్థులను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సంస్కృతి వంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. జాతీయ స్థాయి భాగస్వామ్యం, ఉత్సాహభరితమైన పోటీలు, విభిన్న కార్యక్రమాలతో సంస్కృతి--2కె26 విజయవంతంగా ముగియడంతో, నాణ్యమైన మేనేజ్‌మెంట్ విద్యకు ఐపీఈ ప్రాధాన్యతను మరోసారి చాటుకుంది. ఐపీఈలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఏఐసీటీఈ అనుమతితో నిర్వహిస్తున్న పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయి. మార్కెటింగ్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ బిజినెస్, బిజినెస్ అనలిటిక్స్‌తో పాటు ఫెలో ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌పీఎం) అందుబాటులో ఉన్నాయి.

వివరాలకు: www.ipeindia.ఒరిజినల్

ఈ కార్యక్రమానికి ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి అధ్యక్షత వహించారు. డీన్ (అకడమిక్స్) ప్రొఫెసర్ వి. శ్రీకాంత్, డీన్ (రిసెర్చ్) ప్రొఫెసర్ చి. లక్ష్మీకుమారి, స్టూడెంట్ అఫైర్స్ కోఆర్డినేటర్ డా. రాజ్‌కుమార్ పిల్లై, జాయింట్ కోఆర్డినేటర్ డా. జ్యోతి కే పాల్గొన్నారు. 31ఎస్ ఎమ్ పి టి 1 సినీ నటుడు కమల్ కామరాజుకు మెమెంటో అందిస్తున్న ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి 31ఎస్ ఎమ్ పి టి 2 విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు.

## స్పోర్ట్స్ మీట్ తో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం

### మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఐ యం ఏ చైర్మన్ ,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు
### ముగిసిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్పోర్ట్స్ మీట్ లతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం పెంపొందు తుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఐయంఎ ప్రెసిడెంట్ , ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు తెలియ జేశారు. స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకల బహుమతి



ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంచుతున్నాయి అన్నారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో మరింత చురుకుదనం , ఏకాగ్రత, పోటీ తత్వం , క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను క్రీడలతో పాటు అన్ని రంగాలలో నిత్యం ప్రోత్సహించి ఉన్నత స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు అన్ని రకాల క్రీడా పోటీలలో తమ సత్తా చాటి రాణించారని తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అంతకుముందు పాఠశాలలో సీనియర్ విద్యార్థులకు కబడ్డీ, కో కో, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా జరిగాయి. సభానంతరం 22 రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా యస్.పి. శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.



సంగారెడ్డి జిల్లా జనవరి 31 నేటి శుభోదయ ప్రతినిధి: శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## యాదావిధిగా ప్రజావాణి -జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, జనవరి 31 నేటి శుభోదయ ప్రతినిధి : ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీన యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్ కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు





హైదరాబాద్, జనవరి 31, నేటి శుభోదయ ప్రతినిధి: జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. శనివారం దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్ళింది. ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సు ల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు తీసుకెళ్లనున్నారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది. ఈ విజిట్ ద్వారా ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది. చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శించనున్నారు.





ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ-సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్ కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ఎంసిని పలువురు ప్రశంసిస్తున్నారు. పిఆర్ఓ , జీహెచ్ఎంసీ ద్వారా జారీ చేయడమైనది

## తెల్ల తెల్లవారంగానే పెన్షన్ల(చంద్రన్న) లక్ష్మీ తలుపు తట్టింది..

ప్రతి ఇంట్లో పండగ తెచ్చింది.

శ్రీ యాగంటి మల్లికార్జున రావు గారు



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 31; నేటి శుభోదయం: గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు ఆదేశాలతో ఒకరోజు ముందుగానే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమం తెల్లవారంగానే మాచర్ల నియోజకవర్గంలో ప్రారంభమైంది... మాచర్ల పట్టణం వివిధ వార్డులో పెన్షన్ పంపిణీ చేశారు...వారితోపాటు మాజీ వార్డు కౌన్సిలర్లు మంజుల వెంకటేశ్వర్లు గారు,బండ్ల శీను, చందు గౌడ్,పిన్నంశెట్టి కృష్ణ, కూటమి నాయకులు మరియు సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు..... ఈ సందర్బంగా యాగంటి గారు మాట్లాడుతూ !! ఇంటింటికి వెళ్లారు తలుపు తట్టారు చంద్రన్న పంపారు మీకు ఒక రోజు ముందుగా పెన్షన్ ఇస్తున్నామని ప్రతి పింఛనుదారుల్ని చిరునవ్వుతో పలకరించారు..





ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా 19 నెలల పూట మీ పాలనలో ఒకటవ తేదీ పెన్షన్లను ఇస్తున్న ప్రభుత్వం మా కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ అధికమిస్తూ ప్రతి అవ్వ ప్రతి తాత చిరునవ్వుతో కూటమి పాలనలో ఆనందంగా ఉండాలన్న మన నేతల సంకల్ప దీక్షతో పెన్షన్ను పంపిణీ చేస్తున్నాం అని వెల్లడించారు... కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో మన మాచర్ల నియోజకవర్గ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు మన ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారు అని వెల్లడించారు.. ముఖ్యంగా మాచర్ల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా 10 కోట్లు అభివృద్ధి పనులతో ముందుకు తీసుకు వెళుతున్నాం అని మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నారు ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారు అని వెల్లడించారు.. అదేవిధంగా నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు... అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరించండి దీవించండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగరవేదం. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇద్దాం అని యాగంటి గారు పిలుపునిచ్చారు....


## బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి జనవరి 31 నేటి శుభోదయ ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 32, 33 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల బాకీ కార్డులను పంపిణీ చేస్తూ, ఇప్పటివరకు అమలుకాని హామీలను ప్రజలకు గుర్తు చేశారు. కాంగ్రెస్ హామీలు అమలుకావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రాజనర్సు, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, అభ్యర్థులు నాయికోటి నవీన్, గోవర్ధన్ నాయక్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడారంలో ఆర్టీసీ ఫెయిల్యూర్.. బస్సులు లేక భక్తుల అవస్థలు




ములుగు: మేడారం జనవరి 31 నేటి శుభోదయ ప్రతినిధి మహాజాతరలో భక్తుల తరలింపులో ఆర్టీసీ పూర్తిగా విఫలమైంది. గంటల తరబడి ఎదురుచూసినా బస్సులు అందుబాటులోకి రాకపోవడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో బస్టాండ్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. హనుమకొండ, హైదరాబాద్ వెళ్లేందుకు బస్సులు లేక వేలాది మంది భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల కొరతతో పాటు అధికారులు అందుబాటులో లేకపోవడం భక్తుల్లో అసంతృప్తిని పెంచింది. పోలీసులకు, అధికారులకు మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని భక్తులు ఆరోపిస్తున్నారు. మేడారం ఆర్టీసీ బస్టాండ్ వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిపోయింది. చంటి బిడ్డలతో వచ్చిన తల్లులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఏ పార్టీ గెలుస్తుంది

- లేటెస్ట్ సర్వే

అమరావతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్ (ఎంఓటీఎన్) సర్వే చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా దేశవ్యాప్తంగా ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉంది. ప్రజలు ఏమను కుంటున్నారో సర్వే ద్వారా అంచనా వేస్తోంది. అలాగే రాష్ట్రాల వారీగా కూడా సర్వే ఫలితాలను విడుదల చేస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సర్వే ఫలితాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కలిపి 164 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించాయి. వైఎస్సార్‌సీపీ కేవలం 11 స్థానాలకు పరిమితం అయ్యింది. ఎంపీ స్థానాల విషయానికి వస్తే మొత్తం 25 ఎంపీల్లో టీడీపీకి 16, బీజేపీకి 3, జనసేనకు 2 దక్కాయి. వైఎస్సార్‌సీపీ 4 ఎంపీలను గెలుచుకుంది. తాజాగా ఇండియా టుడే సీ ఓటర్ సర్వే ఫలితాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి (ఎన్‌డీఏ) ఓటు శాతం 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగినట్లు వెల్లడించారు. ఎంపీ సీట్ల విషయానికి వస్తే కూటమికి 22 నుంచి 24 సీట్లు వస్తాయని అంచనా వేశారు. వైఎస్సార్‌సీపీ ఓటు శాతం 40 నుంచి 39కు పడిపోయి. 1 నుంచి 3 ఎంపీ సీట్లు వస్తాయంటున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీతో పాటుగా ఇతరులు కలిపి 6 శాతం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సర్వే ఫలితాలను బట్టి ఏపీలో కూటమి ప్రభుత్వంపై పాజిటివ్‌గానే ఉన్నారనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే కూటమి బలంగా ఉండటంతో పాటుగా ప్రభుత్వ పథకాలతో ప్రజలు సానుకూలంగా ఉన్నారని చెబుతున్నారు. అయితే వైఎస్సార్‌సీపీకి మాత్రం ఒక శాతం ఓటు షేర్ పడిపోతుందని చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఈ సర్వే ఫలితాలు కూటమికి సానుకూలంగా ఉంటే వైఎస్సార్‌సీపీకి మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయనే చెప్పాలి. తాజాగా ఇండియా టుడే సీ ఓటర్ సర్వే ఫలితాల ప్రకారం.. తెలంగాణలో అంచనాలను కూడా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీకి 2024లో 40.1 శాతం ఓట్ షేర్ వచ్చింది. ఇప్పుడు అది 41శాతానికి పెరిగిందని సర్వే ద్వారా చెబుతున్నారు. బీజేపీకి 2024లో 35శాతం ఉండగా ఇప్పుడు 33 శాతానికి తగ్గిందంటున్నారు. బీఆర్ఎస్ విషయానికి వస్తే 2024లో 16.6 శాతం రాగా 18 శాతానికి పెరిగిందంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి కాస్త బలం పెరగగా బీజేపీకి తగ్గింది, బీఆర్ఎస్‌కు 1.5శాతం వరకు పెరిగింది. దేశ వ్యాప్తంగా ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీ సొంతంగా మెజారిటీ సాధిస్తుందని ఇండియా టుడే సీ ఓటర్ సర్వే చెబుతోంది. ఎన్డీయే ఏకంగా 352 సీట్లు గెలుస్తుందని అంచనా వేశారు. వీటిలో బీజేపీకి సొంతంగా 287 సీట్లు వస్తాయని, ఇండి కూటమి మాత్రం 182 స్థానాలకు పరిమితం అవుతుందని కాంగ్రెస్ పార్టీకి 80 స్థానాలు మాత్రమే దక్కుతాయని సర్వేలో తేలిందంటున్నారు.

## యాడికి సీఐ ఆర్ శ్రీనివాసులు తో విజన్ విద్యార్థుల ముఖాముఖి...



యాడికి జనవరి 31 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: పట్టణంలోని విజన్ విద్యాసంస్థల విద్యార్థులు యాడికి సిఐ ఆర్ శ్రీనివాసులు తో ముఖాముఖి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విజన్ విద్యార్థులు ఆర్ శ్రీనివాసులు ని ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి, విద్యార్థులు తమరి స్థాయికి రావాలంటే ఏం చేయాలి, ఇక్కడ పోలీస్ స్టేషన్లో ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారు, దొంగలను ఎలా పట్టుకుంటారు, విద్యార్థులు జీవితంలో ఎలా ఉండాలి అనే ప్రశ్నలకు సీఐ శ్రీనివాసులు ఎంతో ఓపికగా చాలా చక్కగా వారికి సమాధానం చెప్పడం జరిగింది. విద్యార్థి దశ నుంచి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణను కలిగి ఉండాలని ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకూడదని ఒక ప్రణాళిక బద్ధంగా జీవితాన్ని మలుచుకోవాలని తల్లిదండ్రులకు ఎలాంటి చెడ్డ పేరు తీసుకురాకూడదని జీవితంలో కష్టపడి మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన చాలా చక్కగా విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే కేసు ఫైల్స్ గురించి చట్టాల గురించి కూడా విద్యార్థులకు వివరించడం జరిగింది . ఈ సందర్భంగా విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కి మీరు తమ విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు ఇంత చక్కగా వివరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చెప్పడం జరిగింది.



## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్



నేటి శుభోదయ శంషాబాద్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు శనివారం రోజు తిరుమల లో వైకుంఠ ద్వారం ద్వారా ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.కార్యక్రమంలో బాకారం గ్రామ సర్పంచ్ ఏ. వెంకటేష్ గౌడ్,జి.శ్రీశైలం గౌడ్,ప్రభాకర్,కే.వెంకటేష్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## మోహన్ కు జాతీయస్థాయిలో బహుమతి






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వాసి ఐమార్క్ జగన్ ఆధ్వర్యంలో మోతుగూడెంలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లో భాగంగా నిర్వహించిన స్పాట్ కాంపిటీషన్‌లో ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన మోహన్ (ఎం క్లిక్స్) ట్రెడిషనల్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి సాధించారు. ఈ వర్క్‌షాప్‌కు విశాఖపట్నానికి చెందిన ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ బి.కె. అగ్రవాల్, ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ సి.ఎన్.సి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని ఫోటోగ్రఫీకి సంబంధించిన పలు సాంకేతిక మెళుకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవహరించిన రవికుమార్ (తెనాలి), ప్రసాద్





(విజయవాడ) ల ఆధ్వర్యంలో మూడు విభాగాల్లో 15 మందికి అవార్డులు ప్రదానం చేయగా, భద్రాచలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్.కే. షరీఫ్ మెమోరియల్ అవార్డును కూడా జడ్జిమెంట్ చేశారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్, కోశాధికారి తిరుపతిరావు పాల్గొని విజేతలకు సర్టిఫికేట్లు, అవార్డులు అందజేశారు.

## రమణి మాల్యాల ఫిర్యాదుపై హైడ్రా స్పందన

డిసెంబర్ 18న హైడ్రాకు రమణి మల్యాల ఫిర్యాదు

సర్వేనెంబర్301 ప్రభుత్వ భూమిని రక్షించిన హైడ్రా

బాచుపల్లి కృష్ణజ హిల్స్ ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్

ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి హర్షం



బాచుపల్లి, జనవరి31(**నేటి శుభోదయ**): ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన హైడ్రా చేస్తున్న చర్యలు హర్షణీయమని ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ రమణి మాల్యాల పేర్కొన్నారు. గత నెల డిసెంబర్18న బాచుపల్లి కృష్ణజ హిల్స్ 301 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలం కబ్జాలు చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా కమిషనర్ పరిశీలించిన అనంతరం ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని హైడ్రా అధికారులకు ఆదేశించడంతో శనివారం బాచుపల్లిలోని కృష్ణజ హిల్స్ సర్వే నెంబర్ 301 ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా టీమ్ జేసిబిల సహాయంతో ఫెన్సింగ్ వేయడం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా ఈ స్థలాన్ని కొంతమంది రాజకీయ నాయకుల నుంచి కబ్జాకోరుల నుంచి కాపాడుకుంటూ వచ్చామని, గత రెండు సంవత్సరాలుగా వికాస్ స్కూల్ యాజమాన్యం వారు బస్ పార్కింగ్ చేయడం వల్ల కబ్జాలు ఆగాయి కానీ స్కూల్ యాజమాన్యం వాళ్లు మాకు బస్సు పార్కింగ్ కి స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని తెలిసిన వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గత నెల 18న ప్రభుత్వ స్థలాన్ని కాపాడటానికి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందని, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి, రాజకీయ నాయకులు చేతుల్లోకి ప్రభుత్వ స్థలం ఆస్తులు వెళ్లకుండా కాపాడాలని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తులు కాలనీ ప్రజలకి ప్రజాప్రయోజనానికి ఉపయోగపడేలా పార్కులు, ప్రభుత్వ పాఠశాల, ఆస్పత్రి వంటి వాటికి వినియోగించాలని సూచించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, వారి టీమ్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.






## ప్రజా గాయకుడికి ఘన నివాళులు అర్పించిన కాకిఈశ్వర్ ముదిరాజ్

ప్రజా గాయకుడు గద్దర్ 77వ జయంతి ఘనంగా నిర్వహించిన


కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి గాయకుడు నేడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ గుమ్మడి విట్టల్ రావు 77వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం అగ్రికల్చర్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త మహేశ్వరం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్ . శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యాల దేవేందర్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా. మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ సాంబయ్య. గదగూటి జంగయ్య ముదిరాజ్. పుట్ల గారి చందు.గదగూటి మహేందర్ ముదిరాజ్. కాకి మల్లేష్ ముదిరాజ్. మోతే యాదయ్య. రేవల్లే బాలరాజ్. పేయ్యల కృష్ణ .మోతే రాజు. మోతే మైసయ్య. గగనం రాజలింగం. గగనం ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు


## ప్రత్యేక సమగ్ర సవరణను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని, ఓటరు జాబితాలో గల ఓటర్ల మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు వారి తరపున ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని అన్నారు. జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ పట్ల రాజకీయ పార్టీలకు అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ ఫారం 6, 6ఏ, 7, 8 లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు నాదర్ గుల్ కు కెఎల్ఆర్ రాక

## రోడ్ల విస్తరణ, నాలాలు, సమస్యల పరిశీలన
## ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వినతి
## హైదరాబాద్ తోపాటు జిహెచ్ఎంసి డివిజన్ల అభివృద్ధి: కిచ్చెన్న



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండల కేంద్రంలోని నాదర్ గుల్ గ్రామంలో రోడ్ల వెడల్పు- మరమ్మతులు, గ్రీన్ హోమ్స్ లో ట్రంక్ లైన్, సున్నం చెరువు నాలా విస్తరణ, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, ఇంటర్- డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కేఎల్ఆర్ కు వినతి పత్రం అందించారు. మందమల్లమ్మ- బాలాపూర్- బడంగ్ పేట- నాదర్ గుల్- ఆదిభట్ల రేడియల్ రోడ్డు విస్తరణకు కరెంట్ స్థంబాలు అడ్డంగా ఉన్నాయని... వాటిని తొలగించాలని కిచ్చెన్నకు నాదర్ గుల్ కాంగ్రెస్ లీడర్లు విజ్ఞప్తి చేశారు. పూర్తి సమస్యల పరిష్కారం కోసం రేపు ఉదయం నాదర్ గుల్ గ్రామానికి వచ్చి స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు 7 ఎకరాల 5 గుంటల ప్రభుత్వ భూమి సిద్ధంగా ఉందని మాజీ సర్పంచ్ మర్రి హనుమంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరామ్ రెడ్డి, పుట్టగళ్ల జగన్, ఆనంద్ రెడ్డి, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, యాతం కుమార్ యాదవ్, మర్రి లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, నాగరాజు, శేఖర్, వెంకటేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్ తెలిపారు. కాలనీలతో విస్తరించిన నాదర్ గుల్ గ్రామంలో 50 హైమాస్ లైట్లను ఎస్ డిఎఫ్ నిధుల కింద త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ కాంగ్రెస్ నాయకులు సహా డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# కూటూరులో మంచినీటి బోరు పనులకు శ్రీకారం

## - ఎంపీటీసీ నిధులతో పరిష్కారం



కూనవరం: జనవరి 31: (నేటి శుభోదయం): మండలంలోని కూటూరు గ్రామంలో నెలకొన్న మంచినీటి ఎద్దడిని తీర్చేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు ముందడుగు వేశారు. ఎంపీటీసీ నిధులతో మంజూరైన నూతన



మంచినీటి బోరు నిర్మాణ పనులను ఎంపీటీసీ, సర్పంచ్ శనివారం కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.?గ్రామంలోని తాగునీటి ఎద్దడిని గుర్తించి, తన కోటా కింద వచ్చిన ఎంపీటీసీ నిధులతో ఈ బోరు వేయిస్తున్నట్లు ఎంపీటీసీ ధర్మల అమ్మోజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అరకొర నిధులు కాకుండా, జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే గ్రామాల అభివృద్ధి పూర్తిస్థాయిలో సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు మరియు నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు:

బి. వెంకమ్మ (సర్పంచ్) పాయం సీతారామయ్య (మాజీ సర్పంచ్) పాయం శేఖర్ (ఉప సర్పంచ్) వార్డు సభ్యులు: కారం సీతమ్మ, కట్టం ప్రభాకర్, సోడె శ్రీరాములు, కారం దారయ్య తదితరులు. మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎంపీటీసీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# కందుకూర్ మండలాభివృద్ధికి నిధులు మంజూరు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలాభివృధికి నిధులు మంజూరైనట్లు మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ క్రిష్ణానాయక్ తెలిపారు. మండల కేంద్రంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ సరికొండ మల్లేశ్, సర్పంచ్లు మహేశ్ గౌడ్, సరి కొండ పాండులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీసీ రోడ్లకు రూ.5.56 లక్షలు, హైమాస్ట్ లైట్లకు రూ.1.88లక్షలు మొత్తం రూ.7.44లక్షలు మంజూరైనట్లు వివరించారు. అండర్ డ్రైనేజీల నిర్మాణానికి కొత్తగూడకు రూ.రూ. 50లక్షలు, దెబ్బడగూడకు రూ.35 లక్షలు, జైత్వారం రూ. 15 లక్షలు, నేదునూరుకు రూ.50లక్షలు, కందుకూరుకు రూ.75 లక్షలు, లేమూరుకు రూ.52లక్షలు, కొలనుగూడకు రూ.35లక్షలు, పులిమామిడికి రూ.30ల క్షలు, బాచుపల్లికి 30లక్షలు, రాచులూరుకు 15లక్షలు, పెద్దమ్మతండాకు 13లక్షలు, మాదా పూరుకు 20లక్షలు, గూడూరుకు 20లక్షలు, కొత్తూరుకు 30లక్షలు, కటికపల్లికి 5లక్షలు, మీర్ ఖాన్పటు 30లక్షలు, గుమ్మడవెల్లికి 23 లక్షలు, బేగంపేట్కు 15లక్షలు మంజూరైనట్లు పేర్కొ న్నారు. అదే విధంగా హైమాస్ట్ లైట్లకు సరస్వతిగూడకు రూ.8లక్షలు, దాసర్లపల్లికి 13లక్షలు, దెబ్బడగూడకు 10లక్షలు, జైత్వారం 9లక్షలు, నేదునూరుకు 19లక్షలు, దన్నారం 4లక్షలు, కొత్తగూడకు 6.5 లక్షలు, లేమూరుకు 16.5లక్షలు, కొలనుగూడకు 8 లక్షలు, పులిమామిడికి 8 లక్షలు, బాచుపల్లికి 12 లక్షలు, రాచులూరుకు 4లక్షలు, పెద్దమ్మతండాకు 8లక్షలు, మాదా పూరుకు 13లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాణాప్రతా ప్రెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, జగన్, నిమ్మ రాజశేఖరెడ్డి పాల్గొన్నారు.

# కొండురు, చిన్నవాల్గోట్ గ్రామంలో అవగాహన కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) జనవరి 31. : సిరికొండ మండలం కొండూరు, చిన్న వాల్గోట్ గ్రామ పంచాయతీల వద్ద తహసిల్దార్ రవీందర్ రావు ఆధ్వర్యంలో గ్రామల ప్రజలకు ఎలక్షన్ అవగాహన మరియు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, చీఖీదీూ స్కీమ్, మాన్యువల్ ఇసుక డీడీలు కాకుండ ఆన్లైన్ పద్ధతి ఎలా చేయాలో దాని గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైన పర్మిషన్ లేకుండ గ్రామంలో ఇసుక మరియు మొరం అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడును అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండురు సర్పంచ్ నర్మాలభాస్కర్, చిన్న వాల్గోట్ సర్పంచ్ దాడివే గణేష్, ఇరు గ్రామల ఉప సర్పంచులు గాయత్రి, గోవర్ధన్, గ్రామల పరిపాలన అధికారులు పి.జాషువ, కె. నవీన్,ఇరు గ్రామల విడిసి పెద్దలు మరియు ఎలక్షన్ కమిషన్ బిఎల్ఓలు, గ్రామల ప్రజలు, సిరికొండ మండల జీపివోలు, గ్రామ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# “నీళ్లే లేవు... మాటలే మిగిలాయి”.....

## అలియాబాద్ 8వ వార్డులో కాంగ్రెస్ పాలనపై ప్రజాగ్రహం.....



శామీర్ పేట, జనవరి 31:**(నేటి శుభోదయ):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలకు అలియాబాద్ ప్రజలు విసిగిపోయారని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జె. కె. సాయి గౌడ్ ఆరోపించారు. శనివారం అలియాబాద్ బిఆర్ఎస్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బండి లక్ష్మి వెంకట్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం జోరుగా కొనసాగించారు. వార్డు నాయకులు జే.కె. సాయి గౌడ్, జి.కె. శ్రీను, శంకర్ రావు, రాజేష్, రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా అలియాబాద్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక



విధానాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. మంచినీటి సరఫరా లేక ప్రజలు ‘అన్నమో రామ’ అంటూ లబోదిబో అంటున్నారని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేస్తూ, అనుభవం ఉన్న నాయకత్వమే 8వ వార్డు అభివృద్ధికి అవసరమని వివరించారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలియాబాద్ 17వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారము.....

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి 17వ వార్డు ఇన్చార్జిలుగా హేమంత్ పటేల్, దాచబోయిన సాయినాథ్ (బంటి)లకు బాధ్యతలు అప్పగించారు.అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో అర్జున్బస్తిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇస్తూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అలియాబాద్ ప్రాంత అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్కు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శ్యామ్, రామ్, నవీన్ రాజు, శ్రీకాంత్, శెంకర్యం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. 31ఎస్ ఎమ్ పి టి 5 అలియాబాద్ ఎనిమిదవ వార్డులో విస్తృత ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెకె సాయి గౌడ్,శంకర్రావు తదితరులు 31ఎస్ ఎమ్ పి టి 6.17వ వార్డు అర్జున్ బస్తిలో ప్రచారాన్ని కొనసాగిస్తున్న హేమంత్ పటేల్ తో పాటు సీనియర్ నాయకులు తదితరులు

# “త్రివేణి” విద్యార్థులు సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ రక్షణలో తమ ప్రాణాలను ఇచ్చిన అమర జవానుల యొక్క త్యాగాలను స్మరించుకుంటూ సైనిక సంక్షేమానికి తోడ్పాడుగా మన త్రివేణి విద్యాసంస్థలోని విద్యార్థులందరూ కలిసి,



త్రివేణి లోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరి వద్దనుండి వివిధ వర్గాల ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సైనికులు మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సైనికులకి, జవానులకి, అలాగే రైతులకి సహాయం చేసే కార్యక్రమంలో త్రివేణి మేనేజ్మెంట్, త్రివేణి పిల్లలు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు



## ఎన్నికలు ముగిసిన తరువాత పునఃప్రారంభం
## - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): రంగారెడ్డి జిల్లా పరిధిలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో,జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు మరియు పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

# బేగంపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు. కృష్ణ నాయక్



**( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బేగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికను విజయవంతంగా నిర్వహించారు.మండల నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,నూతనంగా ఎన్నికైన సర్పంచులు సరికొండ పాండు,పల్స మహేష్ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు జగన్,డైరెక్టర్ ప్రశాంత్,ఎండి అజీజ్,బండ వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా దయ్యాల శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేతావత్ శ్యామ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోల్కొండ జనార్ధన్,బీసీ సెల్ అధ్యక్షుడిగా బండ శ్రీనివాస్,ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కుర్ర రాజు ఎన్నికయ్యారు.

# పారదర్శకంగా ఈఆర్ఎస్ లబ్ధిదారుల ఎంపిక



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆర్థిక పునరావాస పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. మండలంలోని దివ్యాంగులైన మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 50,000 విలువైన ఒక యూనిట్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను



ఒకచోట చేర్చి, అందరి సమక్షంలో లాటరీ నిర్వహించారు. ఈ పథకం కోసం మొత్తం ఎనిమిది మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా, ఎంపీడీఓ పి. భాగ్యశ్రీ, సి.డి.పి.ఓ ఎన్. దయామణి, ఏపీఎం కె. శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లాటరీ ద్వారా ముగ్గురు అభ్యర్థులను విజేతలుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు బక్కమ్మ, భవానిలతో పాటు స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనంలో ముగ్గురు నిందితులు అరెస్ట్



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 90 కిలోల కాపర్ వైర్, వైరు కట్టర్, స్పానర్లు, గడ్డపలుగు, మూడు మొబైల్ ఫోన్లు మరియు రవాణాకు ఉపయోగించిన మారుతి సుజుకి కారు ను స్వాధీనం చేసుకున్నారు. అచ్చుతాపురం క్రాస్ వద్ద వాహనలు తనిఖీ చేస్తుండగా అనుమానం కలిగి కారును తనిఖీ చేయగా నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడినట్లు, గతంలో 18 కేసుల్లో అరెస్టై జైలు శిక్ష అనుభవించినట్లు బయటపడింది. తెలంగాణలోని దమ్మపేట, కరకగూడెం, ములకలపల్లి, ఏడూళ్లబయ్యారం మండలాల్లో కూడా ఇటీవలి కాలంలో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. దమ్మపేట విద్యుత్ శాఖ ఏఈ ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపినట్లు తెలిపారు ఈ కేసును ఛేదించిన ఎస్ ఐ సాయి కిశోర్ రెడ్డి మరియు సిబ్బందిని ఎస్ పి రోహిత్ రాజ్, డి ఎస్ పి సతీష్ కుమార్, సి ఐ నాగరాజు అభినందించారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

# “ప్రభుత్వం మారింది... సమస్యలు మారలేదు”

## తుర్కపల్లి రెండో వార్డులో బిఆర్ఎస్ ప్రచారం ఉధృతం



శామీర్ పేట, జనవరి 31:**(నేటి శుభోదయ):** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు తుర్కపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో టీఆర్ఎస్ ప్రచారం ఊపందుకుంది. వార్డు సభ్యులు శివ యాదవ్ నేతృత్వంలో, టీఆర్ఎస్ రెండో వార్డు అభ్యర్థి చీరల లావణ్య శివ యాదవ్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా స్థానికులను కలుసుకుని వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కొరత, వృద్ధాప్య పింఛన్ల జాప్యం, విద్యుత్ సేవల్లో అంతరాయాలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చీరల లావణ్య శివ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాల వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, టీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రెండో వార్డులో టీఆర్ఎస్‌ను గెలిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరు అనిల్ కుమార్, శ్రీరామ్ యాదవ్, వెంకటేష్, సోను తదితరులు పాల్గొన్నారు. 31ఎస్ ఎమ్ పి టి 7 తుర్కపల్లి రెండో వార్డ్ లోబి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చీరల లావణ్య శివా యాదవ్ ప్రచారంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అలియాబాద్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి బలం.....

ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో బీజేపీ నేత పార్టీలో చేరిక......



శామీర్ పేట, జనవరి 31:(**నేటి శుభోదయ**): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి శాసనసభ్యులు, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంతో పాటు పార్టీ శ్రేణులతో సమావేశమై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అలియాబాద్ 17వ వార్డుకు చెందిన తాడేం కుమార్, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నాయకత్వం, అభివృద్ధి దృక్పథానికి ఆకర్షితులై బీజేపీ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సమక్షంలో జరిగిన ఈ చేరికతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల విశ్వాసానికి కారణమని నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలియాబాద్ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముద్దం మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అనిత లాలయ్య, వంగ వెంకట్ రెడ్డి తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉర్స్ ఉత్సవాలకు కేఎల్ఆర్ కి ఆహ్వానం




( **(నేటి శుభోదయ):** ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): రంగారెడ్డిజిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధి పహాడీషరీఫ్ లో 5వ తారీఖున జరగబోయే బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉర్సు ఉత్సవాలకు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కీచన్నగారి లక్ష్మారెడ్డి ని ఆహ్వానించారు. మాజీ 13వ వార్డు కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్ , మాజీ సర్పంచ్ అబ్దుల్లా బిన్ అవధ్, ముషారఫ్,కాంగ్రెస్ కార్యకర్తలు,దర్గా కమిటీ సభ్యులు మోహిన్ బాబా,ఇమ్రాన్,ఇర్ఫాన్ ,అష్రఫ్ ఆహ్వానించడం జరిగింది. పందెం కొండల్ యాదవ్ ,,మాజీ. కౌన్సిలర్ పహాడీషరీఫ్, జిహెచ్ఎంసి పహాడీషరీఫ్ 64 వ డివిజన్ కోర్డినేటర్

## రాజకీయ దురుద్దేశంతోనే శ్రీవారి లడ్డూపై దుష్ప్రచారం

కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన టీడీపీ కూటమి

జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసిందని చంద్రబాబు ఏ విధంగా నిర్ధారించారో చెప్పాలి



గుడివాడ, జనవరి 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి ఉపయోగించిన నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ స్పష్టం చేయడంతో చంద్రబాబు దుష్ప్రచార కుట్ర బెడిసికొట్టిందని వై. సి. పి. నాయకులుఅన్నారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన టీడీపీ కూటమి కుతంత్రం విఫలమైందన్నారు హర్యానాలోని 'ఐసీఏఆర్- నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్', గుజరాత్ లోని 'నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు(ఎన్డీడీబీ) ఆ నెయ్యి శాంపిల్స్ను పరీక్షించి వాస్తవాన్ని నిర్ధారించాయని పంది, చేప తదితర జీవుల కొవ్వు ఆ నెయ్యిలో కలవనే లేద'ని తేల్చి చెప్పాయన్నారు. లడ్డూపై తీవ్ర ఆరోపణలు చేసిన చంద్రబాబు.. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందంటూ కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం స్థాయిలో ఉన్న చంద్రబాబు భయంకరమైన ఆరోపణలు చేశారంటూ దుయ్యబట్టారు. కోట్లాది హిందువుల మత విశ్వాసాలపై దాడి కాదా? అంటూ నిలదీశారు.తిరుమల లడ్డూపై సీబీఐ ఇచ్చిన రిపోర్ట్ చంద్రబాబు, పవన్ కల్యాణ్కు చెంపపెట్టులా మారిందన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మెరుగుమల కాళీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్ విక్టర్, అద్దేపల్లి పురుషోత్తం, కందుల నాగరాజు, జ్యోతుల మణికంఠ,దుడ్డు చిన్న నీరుడు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల...

సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగ స్వామి.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 31: మంచాల మండలం రంగారెడ్డి జిల్లా సరిహద్దు యాదాద్రి భువనగిరి జిల్లా.సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల సంద ర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలంకేంద్రంలో మహమ్మద్ సు లేమాన్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వ హించే రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సుఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సంస్థాన్ రా యణపురంగ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మిలింగస్వామిఇబ్రహీం పట్నం నియోజకవర్గం వై యస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ సందర్భం గా మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ మాట్లాడుతూ,ఫిబ్రవరి నెల 13వ తేదీ శుక్రవారం రోజు రాచకొండ గా లిబ్ బాబా హజ్రత్ దర్గాఉర్సుఉత్స వాలుప్రారంభంఅవుతాయి శుక్రవా రం సాయంత్రం 4 గంటలకు సంస్థా న్ నారాయణపురం గ్రామం నుండి రాచకొండ దర్గా వరకు గంథం ఊరే గింపు కార్యక్రమం ఉంటుంది ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మునుగోడు ఎమ్మె ల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతిని ధులు వివిధ పార్టీల నాయకులుకుల సంఘల పెద్దలు పత్రిక విలేకరు లు గంధం ఊరేగింపులో పాల్గొంటా రు అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజ కవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ సంస్థాన్ నారాయ ణపురం గ్రామ మాజీ సర్పంచ్ కోటి రెడ్డి నరసింహ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకనినరేందర్ యాదవ్.ఎస్టీ సెల్ మండలం నాయకుడు ఆంబోత్ రామునాయక్ మహమ్మద్ రియాజ్ షరీఫ్ గ్రామప్రజలు యువకులు త దితరులు పాల్గొన్నారు.


# అందుబాటులోకి మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్

**జిల్లాలో ప్రయోగాత్మక అమలుకు శ్రీకారం**

**మ్యానువల్ విధానానికి ఇకపై చెల్లుచీటీ**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక కేటాయింపు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 31 నేటి శుభోదయ: ఇసుక అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ యాప్ విధానాన్ని నిజామాబాద్ జిల్లాలో అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శనివారం ఆమె సబ్ కలెక్టర్లు,తహసీల్దార్లు,ఎంపీడీఓలు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మైనింగ్,గ్రౌండ్ వాటర్ తదితర శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఈ నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు.మ్యానువల్ విధానానికి స్వస్తి పలుకుతూ,ఇక నుండి పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.ప్రయోగత్మకంగా నిజామాబాద్ జిల్లాలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినందున,పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.ఇసుక అవసరమైన వారందరూ ఆన్లైన్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.రెవెన్యూ,పోలీస్,పంచాయతీరాజ్,రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఆన్‌లైన్ లో ఇసుక బుకింగ్ విధానం వల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు మరింత పారదర్శకంగా,నేరుగా ఇసుక అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం లబ్దిదారులకు ఉచితంగా ఇసుకను కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఇసుక లోడింగ్,విలేజ్ ఫండ్ కింద ఒక ఇసుక ట్రాక్టర్ లోడ్ కు కేవలం 612 రూపాయలను మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఇతర గృహ నిర్మాణదారులు,ప్రభుత్వ పనులకు అవసరమైన ఇసుక కోసం1173 రూపాయలు చెల్లించాలన్నారు.ఆన్లైన్ లోనే యూ.పీ.ఐ పేమెంట్ చేయాలని సూచించారు.అయితే ఇసుక తరలింపు కోసం వినియోగదారులే ట్రాక్టర్ వాహనాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్న వినియోగదారులు ప్లేస్టోర్ నుండి మన ఇసుక వాహనం యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని నేరుగా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు.ఆ వివరాలు పంచాయతీ కార్యదర్శికి చేరుతాయని,ఆయన వాటిని పరిశీలించి తహసిల్దార్ కు ఫార్వార్డ్ చేస్తారని అన్నారు.ఇసుక పరిమాణంకు అనుగుణంగా యూపీఐ ద్వారా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం డిజిటల్ విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు.స్మార్ట్ ఫోన్లు లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శులని సంప్రదించి వారి లాగిన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యానువల్ రసీదులు,అనుమతులు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు.ఇసుకను ట్రాక్టర్ ద్వారానే తీసుకెల్లెందుకు అనుమతించాలని,టిప్పర్లు,లారీలు వంటి వాహనాలకు అనుమతి లేదని అన్నారు.అదేవిధంగా ఇసుక రీచ్ లలో కూడా జే.సీ.బీలు,డోజర్లు వంటి యంత్రాలను వినియోగించకూడదని,కూలీల ద్వారానే ట్రాక్టర్ ట్రాలీలో నిర్ణీత పరిమాణం మేరకు ఇసుక లోడింగ్ చేయాలని సూచించారు.మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు కోసం జిల్లాను ఎంపిక చేసినందున అధికారులు నిబద్ధతతో పనిచేసి నూటికి నూరు శాతం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలన్నారు. తహశీల్దార్లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని,ఆర్డీవోలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,బోధన్ ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,మైనింగ్ శాఖ ఏ.డీ జి.సంజయ్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై మహిళా క్రికెట్ గర్జన

**ఇందిరా గాంధీ ఉమెన్ టీ20లో ఉత్తరాఖండ్ విజేత**

**రన్నరప్ గా ఉత్తరప్రదేశ్ జట్టు గెలుపు**

**నిర్వాహకులు మహమ్మద్ మతీన్, ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్యాల సేవలు బేష్**

**స్పోర్టివ్ గా తీసుకొని క్రికెట్ పోటీలలో హుషారుగా పాల్గొనండి**

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మాజీ మిసెస్ ఇండియా రన్నరప్ డాక్టర్ మహమ్మద్ ఫర్వా, డాక్టర్ ఎం.జి .వి. ప్రవీణ్ కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్ కుమార్, రాయల సతీష్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన



ఇందిరా గాంధీ ఉమెన్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో ఉత్తరాఖండ్ జట్టు ఘన విజయం సాధించగా, ఉత్తరప్రదేశ్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు వేడుకలో మాజీ మిసెస్ ఇండియా రన్నరప్, హైకోర్టు న్యాయవాది డాక్టర్ మహమ్మద్ ఫర్వా, ప్రముఖ ఈఎన్‌టి వైద్యులు డాక్టర్ ఎం.జి.వి. ప్రవీణ్ కుమార్, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డాక్టర్స్ మెడికల్ అకాడమీ చైర్మన్ రాయల సతీష్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. రాబోయే రోజుల్లో ఖమ్మం గడ్డపై అంతర్జాతీయ స్థాయి



మహిళా క్రికెట్ టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏడబ్ల్యూటీసీఏ డైరెక్టర్ సందీప్ ఆర్యల సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఖమ్మం గడ్డపై మహిళ క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహించడం అభినందనీయమని, క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతిన్, ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్య సేవలను వారు ప్రశంసించారు. కంటే ఫలితంగా క్రికెట్ టోర్నమెంట్ సాగిందని, మహిళా టోర్నమెంట్ నిర్వహించడం కత్తి మీద సాము లాంటిదని వారన్నారు. ఏడు రోజులపాటు నిర్వహించిన క్రీడ పోటీలు అద్యంతం క్రికెట్ క్రీడాభిమానులను అలరించాయని, క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు మరింత ముందుకు వెళ్లే విధంగా క్రీడా నైపుణ్యాన్ని మెలకువలను నేర్చుకోవాలని, అపజయం పాలైన వారు పోటీలలో క్రికెట్ క్రీడలు జరిగిన లోపాలు మరల పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని వారన్నారు. ఈనెల 25న ప్రారంభమైన జాతీయస్థాయి ఉమెన్ టి20 క్రికెట్ క్రీడా పోటీలలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ , మహారాష్ట్ర, విదర్భ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ జట్లు పాల్గొన్నాయని చివరికి ఫైనల్స్ మ్యాచ్లో ఉత్తరఖండ్ ఉత్తరప్రదేశ్ జట్లు తలపడి కప్పు గెలుచుకోవడంలో ఉత్తరఖండ్ ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ద్వితీయ స్థానంలో ఉత్తర ప్రదేశ్ రన్నరప్ గా నిలిచిందని , ఒక క్రీడాకారిణి ప్రతి ఒక్క క్రీడాకారిణి స్పోర్టివ్ గా తీసుకొని క్రికెట్ పోటీలలో హుషారుగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకునే విధంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. గెలుపొందిన విజేతలు తాము కప్పు గెలుచుకోవడం ఆనందంగా ఉందని ఇక్కడ సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు.

### క్రీడాపోటీల వివరాలు

శనివారం ఫైనల్ మ్యాచ్లో ఉత్తరఖండ్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసి విజయం సాధించింది. 32 పరుగుల ఆధిక్యంతో ఉత్తరాఖండ్ జట్టు విన్నర్ గా నిలిచింది. ఉత్తరప్రదేశ్ జట్టు 18 ఒక ఓవర్లలో 10 వికెట్ నష్టానికి 90 పరుగులు చేసి అపజయం పాలై రన్నరప్ గా నిలిచింది. గెలుపు--ఓటములను స్పోర్టివ్‌గా స్వీకరించి ప్రతి క్రీడాకారిణి మరింత ప్రతిభ కనబర్చేలా ముందుకు సాగాలని సూచించారు. ఫైనల్ మ్యాచ్‌లో ఉత్తరాఖండ్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసి, ఉత్తరప్రదేశ్ జట్టును 18.1 ఓవర్లలో 90 పరుగులకే పరిమితం చేసింది. దీంతో 32 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్ జట్టు విజేతగా నిలిచింది. డాక్టర్ మహమ్మద్ ఫర్వా, డాక్టర్ ఎం.జి.వి. ప్రవీణ్ కుమార్, కురువెళ్ల ప్రవీణ్ కుమార్, రాయల సతీష్, కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏడబ్ల్యూటీసీఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, వివిధ రాష్ట్రాల మహిళా క్రికెట్ జట్లు, నిర్వాహకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కృతజ్ఞతలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, క్రికెట్ క్రీడా పోటీలకు సహకరించిన రాజస్థాన్ మార్బుల్స్ అధినేత బావర్జి, ప్రముఖ ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, డాక్టర్స్ మెడికల్ అకాడమీ చైర్మెన్ , రాయల సతీష్, సుజుకి షోరూం బ్రాంచ్ అధినేత, రాయపూడి పవన్, ఎస్ బి ఐ టి ఆర్ జె సి కృష్ణ , రెజోనేన్స్ విద్యాసంస్థల అధినేత కొండా శ్రీధర్ రావు, ప్రముఖ కవి రచయిత సీనియర్ జర్నలిస్టు మంత్రి ప్రగడ శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ జాని పాషా, ఉమేష్ జి, డిఎన్బి న్యూస్, చక్రధర్, సిద్దు, అభిషేక్ , గ్రౌండ్ మెన్ శ్రీను, ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ , పలు ప్రభుత్వ విభాగాల అధికారులకు నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.



## ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 31 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు,పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఉపకార వేతనాల దరఖాస్తుల హార్డ్ కాపీలను వెంటనే సమర్పించాలి


జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి

మంథని/పెద్దపల్లి, జనవరి -31నేటి శుభోదయ: బీసి , ఈబీసీ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తుల హార్డ్ కాపీలను వెంటనే సమర్పించాలని పెద్దపల్లి జిల్లా అభివృద్ధి అధికారి రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ , ఈ.బి.సి విద్యార్థులకు సంబంధించి ఉపకార వేతనం (ఎం.టి.ఎఫ్) నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. కావున 2023-24, 2024-25, 2025-26 విద్యా సంవత్సరం సంబంధించి జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ దరఖాస్తులు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం నందు హార్డ్ కాపీలను వెంటనే సమర్పించాలని రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీకాంత్ ఎక్కడ ఉన్నావు ఏం చేస్తున్నావు ప్రేమించి పెళ్లి చేసుకున్నాం

**నాన్న ఎక్కడమ్మా అంటూ పిల్లలు అడుగుతున్నారు.**


**ఒకసారి ముఖం చూపియ్యవా శ్రీకాంత్ నీకోసం పరితపిస్తున్న మీ భార్య మానస.**



రాజేంద్రనగర్ జనవరి31 (నేటి శుభోదయ): నాన్న ఎక్కడమ్మా అంటూ పిల్లలు అడుగుతున్నారు.కుటుంబ సభ్యులకు ఎవరికీ చెప్పా చేయకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయి పది నెలలు అయింది.శ్రీకాంత్ నీకోసం వెతుకుతూనే ఉన్నాము శనివారం ఉదయం హైదర్ గూడా గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో స్నేహితులకు కనిపించావు కలిసి మాట్లాడే ప్రయత్నం చేస్తుండగానే కనిపించకుండా మళ్లీ వెళ్లి పోయావు




నిన్ను ఎవరూ ఏమీ అనరు.ఇంటికి రావాలంటూ శ్రీకాంత్ భార్య మానస వేడుకుంటుంది.పూర్తి వివరాల్లోకి వెళితే..రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం ఉత్రాస్ పల్లి గ్రామానికి చెందిన పొట్ట రాములమ్మ పొట్ట కృష్ణయ్య దంపతుల



కుమారుడు శ్రీకాంత్ అదే గ్రామానికి చెందిన మానసను ప్రేమించి 2020లో పెళ్లి చేసుకున్నారు.ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ జీవిస్తున్న శ్రీకాంత్,కొన్నాళ్లు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు.2025 మార్చి 11వ తారీఖున ఉదయం రెండు గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికీ చెప్పా చేయకుండా కనిపించకుండా పోయాడు.ఈ విషయాన్ని షాద్నగర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసుగా నమోదు కూడా చేసి ఉన్నాం.శ్రీకాంత్ కోసం మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో కూడా వెతుకుతూనే ఉన్నాము.మా గ్రామానికి చెందిన వారు శనివారం ఉదయం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదర్ గూడా గ్రామంలోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద గల హనుమాన్ టెంపుల్ లో దర్శనానికి వచ్చి ఉన్నాడని ఆ దేవాలయానికి వచ్చిన మా గ్రామస్తులు ఇతను శ్రీకాంత్ అవునా కాదా అని ఫోటోలు తీసుకుని దగ్గరికి వెళ్లే ప్రయత్నం చేస్తుండగానే గమనించిన శ్రీకాంత్ అక్కడి నుండి పారిపోయాడు.గృహ నిర్మాణంలో భాగంగా హైదర్ గూడా ఏరియాలో అపార్ట్మెంట్లో కానీ ఇళ్లలో కానీ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ స్థానికంగా ఉంటాడన్న విశ్వాసం శ్రీకాంత్ భార్య మానస ఆవేదన వ్యక్తం

# ఎల్ఓసి పత్రాలు అందజేసిన

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

### పార్టీలకు,కులాలకు,మతాలకతీతంగా తన నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 31 నేటి శుభోదయ: ఇందూరు అర్బన్ ఎమ్మెల్యేగా పేద రోగికి అండగా నిలిచి ధన్పాల్ సూర్యనారాయణ అర్హులైన వారికి ఎల్ఓసి పత్రాలను అందజేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన గౌతమ్ నగర్ నివాసి షేక్ బాబు మియా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ పంజాగుట్ట ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స చేయించుకున్నారు.దీంతో బాధితుడికి బ్రౌన్ శస్త్రచికిత్స,కొలొస్టోమీ,దీర్ఘకాల ఐసీయూ చికిత్స,రక్త మార్పిడి వంటి వైద్య సేవల కోసం సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుండటంతో,ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ నేపథ్యంలో,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి సదరు పేద రోగికి ఎల్ఓసి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడడమే తన కర్తవ్యం అని ఎమ్మెల్యే పేర్కొంటూ,ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలకేంద్రంలో పౌరహక్కుల దినోత్సవం మరియు అరైవ్-ఎలైవ్ కార్యక్రమం ఏర్పాటు





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటి శుభోదయ)జనవరి 31.: ధర్పల్లి మండల కేంద్రంలో మండల ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అరైవ్-ఎలైవ్ అవగహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ధర్పల్లి ఎస్సై సామ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణలు పాటించాలని సూచించారు. ధర్పల్లి మండలం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆవరణంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. కారులో ప్రయాణిస్తే సీట్ బెల్ట్ తప్పకుండ పెట్టుకోవలని మద్యం తాగి వాహనం నడపవద్దు అన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుడదని ఆదేశించారు. అలాగే ఎస్సీ కమిటీ హాల్ లోనే శనివారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగ అవగాహన సదస్సు కూడ నిర్వహించారు. అధికారులు, నాయకులు మాట్లడుతు సమాజంలో అంటరానితనం, అసమానతలను, తొలగించి పౌరులందరు సమాన గౌరవం పొందడమే పౌర హక్కుల ప్రధాన లక్ష్యమని ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం కమ్యూనిటీ హాల్ లో జరిగిన పౌర హక్కుల దినోత్సవనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ ప్రతిజ్ఞ చేయించారు. అలగే ఎస్ఐ మాట్లాడుతూ ప్రతినెల చివరి రోజున ఒక గ్రామంలో ఈ కార్యక్రమం ద్వార పౌరహక్కులపై అవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీలపై వివక్ష లేదా ఇతర సమస్యలు ఎదురైతే భయపడకుండ తహసిల్దార్, ఎస్సైలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శాంత, ఎస్సై శ్రీనివాస్ ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, దేవేందర్, పోలీస్ సిబ్బంది, యువకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి గూడలో భూ సర్వే ను తక్షణ నిర్వహించాలి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచన్నగారి లక్ష్మారెడ్డి (మాజీ ఎమ్మెల్యే) ఆదేశాల మేరకు, కందుకూరు మండలం లేమూరు రెవెన్యూ పరిధిలోని సరస్వతి గూడ గ్రామంలో 39 నుండి 97 వరకు భూభారతి భూ సర్వేను తక్షణమే నిర్వహించాలని కోరుతూ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూమి రికార్డుల ఏడి (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు మల్లేష్ ముదిరాజ్, కాల్వ రాజు ముదిరాజ్ పాల్గొని గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సరస్వతి గూడ గ్రామంలో భూ హద్దుల స్పష్టత లేకపోవడం, రికార్డుల వ్యత్యాసాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. భూభారతి భూ సర్వే నిర్వహణ ద్వారా భూముల హద్దులు స్పష్టంగా నిర్ధారణ కావడంతో పాటు, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించి, రైతులు మరియు గ్రామ ప్రజలకు న్యాయం జరుగుతుందని నాయకులు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో భూ పరిపాలన మరింత పారదర్శకంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వారు కోరారు.

## కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యంతో నా బిడ్డను కోల్పోయాను

### బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి

### విశాఖ విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్ కి మహిళ వినతి

### మహిళ ఫిర్యాదుపై తక్షణం స్పందించిన ఉప ముఖ్యమంత్రి

### సోమవారం బాధిత కుటుంబాన్ని సచివాలయంలోని కార్యాలయానికి దగ్గరుండి తీసుకురావాలని అధికారులకు ఆదేశం



విశాఖపట్నం, నేటి శుభోదయ ::: విశాఖపట్నం కేజీహెచ్ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా గర్భంలోనే తన శిశువు మృతి చెందిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణం స్పందించారు. బాధిత మహిళను కుటుంబంతో సహా సోమవారం రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయానికి వెంటబెట్టుకుని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బాధిత మహిళతోపాటు ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి గర్భస్థ శిశువు మృతికి సంబంధించి వివరాలు తెలుసుకుంటారు. శుక్రవారం రాత్రి విశాఖ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉండగా విమానాశ్రయంలో పట్నాల ఉమాదేవి అనే మహిళ పవన్ కళ్యాణ్ ని కలిశారు. గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కాన్పు నిమిత్తం కేజీహెచ్ లో చేరగా వైద్యులు, సిబ్బంది తన పట్ల, తన కుటుంబ సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా, ఎంతో అమానవీయంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు.




కాన్పుకి ఇచ్చిన గడువు పూర్తయ్యిందని తెలిపినప్పటికీ సాధారణ కాన్పు పేరిట నరకం చూపించారని, తన పరిస్థితి ఆందోళనకంగా ఉందని కుటుంబ సభ్యులు పదేపదే చెప్పినా వినిపించుకోలేదని తెలిపారు. పైగా తన కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషించారని, కాన్పు సమయంలో తన గుండెల పైకి ఎక్క కూర్చుని సాధారణ కాన్పు పేరిట అమానవీయంగా ప్రవర్తించారని వాపోయారు. చివరి నిమిషం వరకు సిజేరియన్ నిర్ణయం తీసుకోకపోవడం కారణంగా మృత శిశువుకి జన్మనివ్వాల్సి వచ్చిందని ఆమె చెప్పారు. కేజీహెచ్ సిబ్బంది తీరుతో శారీరక హింసతోపాటు జీవితకాలం మనో వేదన మిగిల్చిందంటూ తన గోడు వెళ్లబోసుకున్నారు. తన లాంటి దుస్థితి మరో మహిళకు రాకుండా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆ మహిళ వేదన విని చలించిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వం తరఫున తగిన భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

# నోడల్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి

### అదనపు కలెక్టర్ అంకిత్ ఎన్నికల పరిశీలకులతో కలిసి అధికారులతో సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 31 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణరెడ్డి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ లతో కలిసి శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని,పోలింగ్,కౌంటింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు.ఎన్నికల విధులు ఎంతో కీలకమైనందున ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా,సాఫీగా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అంతా సిద్ధంగా ఉండాలన్నారు.ఈ నెల11న పోలింగ్,13న కౌంటింగ్ జరగనున్న దృష్ట్యా ఎన్నికల సిబ్బంది,సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ,మెటీరియల్ మేనేజ్మెంట్,ఎన్నికల సిబ్బంది,జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఎస్.ఎస్.టీ,ఎఫ్.ఎస్.టీ బృందాలతో గట్టి నిఘా ఉంచాలన్నారు.సరిహద్దు ప్రాంతాలలో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు జరిపించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పరిశీలన చేసుకోవాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ ప్రక్రియలకు సంబంధించిన వివిధ రిపోర్టులను తప్పులు లేకుండా ఎప్పటికప్పుడు టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.సమస్యాత్మక,అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతూ,వెబ్ క్యాస్టింగ్ జరిపించాలన్నారు.డిస్ట్రిబ్యూషన్,రిసీవింగ్ సెంటర్ల వద్ద తగిన భద్రత,సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చివరి సమయంలో హడావుడి పడకుండా ముందస్తుగానే ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని హితవు పలికారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు.ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని,ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు.నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ,నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని సూచించారు.సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## చీపునుంతల గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు


### హైదరాబాద్ కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు

### సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ

### కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



తలకొండపల్లి:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ తెలిపారు.మెడికల్ క్యాంపులో డాక్టర్ శృతిక,డాక్టర్ రిషి,చీపునుంతల,తుమ్మలకుంట తాండ రెండు గ్రామాల యొక్క సుమారు 280 మంది గ్రామ ప్రజలకు బీపీ,షుగర్,కంటికి సంబందించిన పరీక్షలు,జ్వరం,వొళ్ళు నొప్పులు,కాళ్ళ నొప్పులు మొదలగు ఇతర సమస్యలకు పరీక్షలు నిర్వహించి చూడడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి, ప్రతీ రోజు ఉదయం వ్యాయామం చేస్తూ, సరైన ఆహారం తీసుకోని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు తెలియజేశారు.అదేవిధంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ..డాక్టర్స్ దైవంతో సమానం అనే సామెత గుర్తుకొస్తుంది.ఇలాంటి మంచి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు చేయడం చాలా సంతోషకారం,డాక్టర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు మిద్దా చెన్నకేశవులు, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్,ఎం.రాజు, గుమ్మడి శారదా, ఆల్వాల్ రెడ్డి,అంజమ్మ, సి ఎచ్ రాజు, సెక్రటరీ యాదగిరి,జీ పి ఓ భాగ్యలక్ష్మి టెక్నీషియన్.టీ. సందీప్,నాయకులు,గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి

### - తీగల అనిత హరినాథ్ రెడ్డి



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): .రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలో రాబోయే ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మహేశ్వరం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ రోజు మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి కెసిఆర్ రిసార్ట్ లోని జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పర్యటనలు: ఎన్నికల ఎజెండా మనదే కావాలని, ప్రతి గ్రామంలో పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. గత ఎన్నికల్లో గెలిచిన వారు, ఓడిన వారు అనే తేడా లేకుండా అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి, లబ్ధిదారులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ఉ మహిళా సంక్షేమం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు జరిగేలా చూడాలని, కూలీలకు పనులు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను, పథకాలను ప్రతి మహిళకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, నూతన సర్పంచులు మరియు మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ కు జన్మదిన శుభాకాంక్షలు

### సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్

### కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకుడు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 31:: మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీంషరీఫ్ జ న్మదినం సందర్భంగా సంస్థాన్ నారా యణపురం రహీం షరీఫ్ జన్మదిన వేడుకలుఘనంగానిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థాన్ నారాయణపురం గ్రామ స ర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగ స్వామి ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గం వైయస్సార్.మాధగోని జంగ య్యగౌడ్ హాజరై కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించి రహీంషరీఫ్ కు జన్మదినశుభాకాం క్షలు తెలిపారు ఈకార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బు గ్గరాములు ముదిరాజ్ సంస్థాన్ నా రాయణ పురం గ్రామమాజీ సర్పం చ్ కోటిరెడ్డి నరసింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని నరేం దర్ యాదవ్ ఎస్టీసెల్ మండలంనా యకుడు ఆంబోతురాము నాయక్ మహమ్మద్ వాజిద్ మహమ్మద్ రి యాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి పార్టీ ఓబీసీ కార్యదర్శిగా భీంగల్ వాసి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)జనవరి 31.: భీంగల్ పట్టణకేంద్రనికి చెందిన పులురి నర్సగౌడ్ నిజామాబాద్ జిల్లా ఓబీసీ జిల్లా కార్యదర్శిగా నియమితులైనట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం కన్వీనర్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కనికరం మధు, మండల అధ్యక్షుడు రవీందర్, జిల్లా సెక్రటరీలు నర్సరెడ్డి, అనిల్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని టి ఎన్ జి ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిఏఈఓఏ) జిల్లా ఫోరమ్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా పెద్దినేని రాధాకృష్ణమూర్తి, టిఎన్జిఓస్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి, ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎం.డి. జానీ బాబా (ఏఈఓ కూసుమంచి ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల కాలపరిమితి వరకు పదవిలో కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలను వెల్లడించారు. అధ్యక్షులుగా ఎం.డి. జానీ బాబా, కూసుమంచి, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కె. శ్రీకాంత్, రఘునాథపాలెం. ఉపాధ్యక్షులుగా ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం అర్బన్. ఎం. ఆదర్శ్, ఖమ్మం రూరల్. ఎ. మౌనిక, ముదిగొండ. కార్యదర్శిగా యు. శివకృష్ణ, రఘునాథపాలెం. కోశాధికారిగా ఆర్. బాలకృష్ణ, ఏన్కూర్. జాయింట్ సెక్రటరీగా జి. దీపక్ రెడ్డి, కామేపల్లి. బి. సాయి కుమార్, తల్లాడ. కె. ప్రతిభ, రఘునాథపాలెం. కల్చరల్ సెక్రటరీగా కె. నరేష్, పెనుబల్లి. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీగా కె. గురుమూర్తి, మధిర. ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జి. శివకుమార్, తల్లాడ. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎస్. సైదులు, జి. హరికృష్ణ, ఎన్. నాగసాయి, ఎ. వాసంతి, బి. అవినాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టి ఎన్ జి ఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని యూనియన్ కార్యకలాపాలలో కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్ జైపాల్ విజయకుమార్, టౌన్ ఉపాధ్యక్షుడు దిలీప్ పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల నియమావళితో..

### షాద్ నగర్ లో ముమ్మరంగా వాహనాల తనిఖీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శు భోదయ ప్రతినిధి జనవరి 31: ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శివర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు జరుగుతున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ శ్రీనివాస్, అదేవిధంగా ఫరూక్ నగర్ రెవెన్యూ సిబ్బంది కార్తీక్ అలాగే పలువురు పోలీసు సిబ్బంది కలిసి వాహనాలను ఇక్కడ ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియో రికార్డు చేయిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగదు తరలింపు చట్టరీత్యా నేరమని 50వేల రూపాయల నగదు కన్నా ఎక్కువ రవాణా చేస్తే అది చట్టరీత్యా నేరమని అధికారులు తెలిపారు. శనివారం షాద్ నగర్ పట్టణ శివారులోని మిలీనియం టౌన్షిప్ సమీపంలో నగదు తనిఖీల ప్రత్యేక బృందాలు పలు వాహనాలను తనిఖీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్న విషయం అందరికీ విదితమే. ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా ఉంటుంది. సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేస్తుంది. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్‌లు సీజ్ చేసిన నగదును పోలీసులకు సమర్పిస్తారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్‌కు సమర్పిస్తారు. గ్రీవెన్స్‌సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదును సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఈ బృందాలకు ఉంది. ఎలాంటి సమస్యలు ఎదురైనా కలెక్టరేట్‌లో 24గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ అందుబాటులో కూడా ఉంటుంది. మొత్తానికి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు జరుగుతున్నాయి



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం

### మహేశ్వరం శివగంగా ఆలయ ఏర్పాట్లకు సర్కార్ సహకారం

### పుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: కెవిఎల్ఆర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 31:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో..మహిమాన్విత ఆలయం, భక్తుల కోర్కెలకు కొంగు బంగారంగా నిలిచే మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరి, శివగంగా ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి, ఛైర్మన్ అల్లే కుమార్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను తుక్కుగూడ కార్యాలయంలో కలిసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్న మాట్లాడుతూ... ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయానికి మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి మంత్రులు, ఇన్ఛార్జి మంత్రి శ్రీధర్ బాబుని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని కిచ్చెన్నగారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించారు. మహేశ్వరం పట్టణ నాయకులు, మండల సర్పంచులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభించిన ఉప్పల వెంకటేష్

### నిర్వాహకులు తుమ్మ రమేష్



తలకొండపల్లి: నేటిశుభోదయ : తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తుమ్మ రమేష్,నూతన మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,సర్పంచ్ పట్టికల శేఖర్ యాదవ్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ప్రారంభించడం జరిగింది.తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం సుధా అండ్ మెడికల్ జనరల్ స్టోర్ ను స్థానిక సర్పంచ్ శేఖర్ యాదవ్. ఉప సర్పంచ్. నూకం ఈశ్వర్.మాజీ జడ్పిటిసి నరసింహ, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య.నిర్వాహకులు తుమ్మ రమేష్, కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం వచ్చిన అతిథులకు రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బిఆర్ఎస్ శ్రేణులు గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.


## ఆల్ యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్



నేటి శుభోదయ వికారాబాద్ 31 జనవరి : వికారాబాద్ జిల్లా: మద్గుల్ చిట్టంపల్లి గ్రామంలో చాకలి మల్లేశం జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్--2026 ఘనంగా ముగిసింది. మద్గుల్ చిట్టంపల్లి ఆల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చాకలి సురేష్ నేతృత్వంలో ఈ టోర్నమెంట్‌ను గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. గ్రామ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. టోర్నమెంట్‌లో వివిధ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరగగా, క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఫైనల్ మ్యాచ్ అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గోపాల్ నరసింహులు మరియు పాండు ఎంపీటీసీ సాయన్న ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో శ్రీకాంత్ ప్రథమ బహుమతిని, సురేష్ ద్వితీయ బహుమతిని అందుకున్నారు. అలాగే ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో పాటు ప్రత్యేక ట్రోఫీలను కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో క్రీడా వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చిందని గ్రామస్థులు తెలిపారు. చాకలి మల్లేశం సేవలను స్మరిస్తూ నిర్వహించిన ఈ టోర్నమెంట్ యువతకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమంగా నిలిచింది.



## ఎదురుగొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగ ఏర్పటు



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 31.: సిరికొండ మండలం తూంపల్లి గ్రామంలో గల ఎదురుగొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని వేదపండితులు మంత్రోచ్చరణల మధ్య ఘనంగ నిర్వహించారు. అనంతరం స్వామి వారి రథోత్సవం చేపట్టరు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నరు. ఆలయ కమిటీ భక్తుల కొరకు అన్నదాన, ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

### షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్

### ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి

### స్క్రూటిని తీరును పరిశీలించిన కలెక్టర్

### షాద్ నగర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 31 : ఎన్నికల ప్రక్రియను సజావుగా జరపాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల అధికారి, సిబ్బందిలను ఆదేశించారు. ఫిబ్రవరి 11న జరగబోతున్న షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటను, అదేవిధంగా ఎన్నికల ప్రక్రియను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎన్నికల పర్యవేక్షకుడు మయాంక్ మిట్టల్ పర్యవేక్షించారు. శనివారం స్థానిక మున్సిపాలిటీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న స్క్రూటిని ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాటు తదితర ప్రక్రియ గురించి అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫర్నిచర్ అదేవిధంగా స్టేషనరీ తదితర అంశాలను తెలుసుకొని వాటిని పరిశీలించారు. నామినేషన్లకు సంబంధించి స్క్రూటిని ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అశ్రద్ధ చేయకూడదని సజావుగా జరిగే విధంగా అధికారులు సిబ్బంది అందరూ కృషి చేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఇక్కడ జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లను ప్రక్రియను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్నికల అనంతరం ఈనెల 13న జరగబోయే కౌంటింగ్ తదితర ఫలితాల ఏర్పాట్లు ఇండోర్ స్టేడియంలో చేసినట్లు స్థానిక అధికారి సునీతా రెడ్డి తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక ఆర్డిఓ సరిత తదితరులు ఉన్నారు..

## ఖమ్మం నగరం 6, 7వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 6, 7 డివిజన్లలో కోటీ యాభై లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శనివారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నగర జనాభా ఐదు లక్షలతో శరవేగంగా విస్తరిస్తోందని, అందుకనుగుణంగా రహదారులు, త్రాగునీరు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. చేపట్టిన పనులు పది కాలాలపాటు ఉపయోగపడేటట్టుగా చూడాలన్నారు. ప్రజలు సుఖశాంతులతోటి సంతోషంగా ఉండాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం లేకుండా, నీరు నిల్వకుండా చూడాలని అన్నారు. విద్యా, వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విధంగా ఖమ్మం లో ఉన్నాయన్నారు. దేశంలో పేరున్న స్వామి నారాయణ విశ్వవిద్యాలయం మన దగ్గరనే ఏర్పాటు



చేశామన్నారు. మెడికల్ కాలేజీ కూడా రేపు రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి తోటి ప్రారంభోత్సవం చేస్తారని, అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎంతవరకు వీలు ఉంటే అంతవరకు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని, డ్రైనేజీ, అండర్ డ్రైనేజ్ కు ప్రాధాన్యత ఇస్తూన్నామని తెలిపారు. రోడ్లు వెడల్పు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. గోశాల కు రోడ్డు వెడల్పు చేస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్టు మంత్రి అన్నారు. హైదరాబాద్ కంటే ఆసుపత్రులు,విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఖమ్మం లో నివసించాలని ఆంధ్ర వాళ్ళు కూడా ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ ప్రధాన సమస్యలని గుర్తించి అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు, యూజీడీ కింద రూ.250 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. కొత్తగా విలీనమైన పంచాయతీల్లో రహదారులు, డ్రైన్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని మంత్రి అన్నారు. రహదారుల విస్తరణ, డ్రైనేజీ పనులు పక్కాగా దీర్ఘకాలం ఉపయోగపడేలా చేస్తామని తెలిపారు. ప్రతి ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. విద్య, వైద్యం మెరుగ్గా ఉండటంతో ఇతర జిల్లాల ప్రజలు కూడా ఖమ్మంలో స్థిరపడుతున్నారని అన్నారు. ఖమ్మాన్ని శుభ్రమైన పట్టణంగా, సౌకర్యాలున్న నగరంగా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు గ్రామం లో పౌరహక్కులపై అవగాహన సదస్సు

### సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో పౌర హక్కుల అవగాహన సదస్సు,

### పౌర హక్కుల అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు,




షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 31: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో పౌరుల హక్కులు రాజ్యాంగం కల్పించిన



స్వేచ్ఛలు,సమానత్వం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం సమర్థవంతంగా నిర్వహించిన అధికారుల కృషి అభినందనీయమని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ప్రశంసించారు రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో పౌర హక్కుల ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంతో పాటు హక్కులు బాధ్యతలపై అధికారులు అవగాహన కల్పించారు అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించారు ముఖ్యంగా యువత విద్యార్థులు సామాన్య ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ప్రసంగాలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడం అవసరమని అధికారులు ఈ సందర్భంగా వివరించారు చట్టం ముందు అందరూ సమానమే అన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయపడ్డారు పౌర హక్కుల దినోత్సవాన్ని అర్థవంతంగా నిర్వహిస్తూ సమాజంలో న్యాయం, సమానత్వం,మానవ విలువలపై అవగాహన పెంపొందించిన అధికారుల సేవాభావానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కె.దీప్తి, సోషల్ వెల్ఫేర్ ఎస్. శ్రీలత, ఉపాధ్యాయులుమధు,వెంకటేష్,శివ,గ్రామ సెక్రెటరీ దీపిక, ఉపసర్పంచులు మీసాల ఆరోగ్యం,గట్టు లక్ష్మీ చంద్రయ్య,వార్డు సభ్యులు, వడ్లశివ చారి,మోడీ వినోద దర్శన్,మైలారం శ్రీదేవి దయానంద్,పెండ్లిమడుగుఅరవింద్ గౌడ్,మైలారం దేవేందర్,మీసాల స్వప్న సదానందం,జాన్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,మాజీ సర్పంచ్ మనీలా సంజీవ,కె సిద్దు గౌడ్,కుమ్మరి యాదయ్య,మైలారం పెద్ద జంగయ్య,గుండు కుమార్,మైలారం యాదయ్య,గుండు అనంతి,వడ్ల గోపాల్,బ్యాగరి పోచయ్య,మైలారం నర్సింగ్ రావు,ముందగళ్ళ వినోద్,మైలారం శంకరయ్య,కాసారం రాములు,కొమ్మరబండ మల్లేష్, కవ్వగూడెంరాములు,కారోబార్ రాజు,లక్ష్మయ్య,మైలారం భాస్కర్, సయ్యద్ సలీం,కాసారం చంద్రయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### శ్రీ అమర లింగేశ్వర గీతా భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం

### అన్నదానానికి ఆకారపు రమేష్ సుబ్రహ్మణ్యం 11000

### కండ్లపల్లి వెంకటేష్ గౌడ్, మంజుల దంపతులు 5000 విరాళం

### భక్తులకు అన్నదానం చేసిన లక్ష్మారెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 31 : తెలంగాణ కెరటం జనవరి 31 భజన కార్యక్రమాలు ప్రజలను ఏకం చేయడం, మానసిక ప్రశాంతతను అందించడం, మరియు సంస్కృతిని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని శ్రీ అమర లింగేశ్వర గీతా భజన మండలి సభ్యులు తెలిపారు. షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ, మరియు లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన అమర లింగేశ్వర గీతా భజన మండలి, తబలా ప్రవీణ్ కళాజ్యోతి రమేష్ చారి ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో భక్తి గీతాలు, భజన పాటలు ఆలపించారు. ఈ భక్తి గీతాలు ఆపన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తి పాటలు, భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. దేవాలయంలో భజన కార్యక్రమం నిర్వహించిన శ్రీ అమరలింగేశ్వర గీత భజన మండలి సభ్యులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో లింగారెడ్డి గుడ నూతన సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకారపు రమేష్ సుబ్రహ్మణ్యం అనే భక్తుడు వచ్చే శనివారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమానికి 11వేల రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా షాబాద్ మండలం చర్లగూడ గ్రామానికి చెందిన కండ్లపల్లి వెంకటేష్ గౌడ్, కండ్లపల్లి మంజుల దంపతులు తమ కుమారుడు కీర్తిశేషులు వినోద్ గౌడ్ జ్ఞాపకార్థం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మేడిగడ్డ తండాకు చెందిన పాత్లావత్ లాలి అనే భక్తురాలు 50 కేజీల బియ్యం, పది కిలోల పప్పు, పది కిలోల పెరుగు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లక్ష్మారెడ్డి అనే భక్తుడు శివస్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి

### తలకొండపల్లి ఎస్,ఐ, ఎ.శ్రీకాంత్



(నేటి శుభోదయ): తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన సహదేవి స్వముద్రం లో జరిగింది.పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.వెల్జాల్ గ్రామానికి చెందిన వద్దే బాలమ్మ (60) శుక్రవారం సహదేవి సముద్రంలో చేపలకు వెళ్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్ళిపోయింది. చీకటి పడిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికిన ఆచూకీ కనిపించలేదు. శనివారం మధ్యాహ్నం చెరువులో ఒక ఆడమనిషి శవం స్థానికులకు కనిపించగా వెంటనే వాళ్లు కుటుంబ సభ్యులకు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకొని నీటిపై తేలాడుతున్న మృతదేహాన్ని బయటకు తీయడంతో వెల్జాల్ గ్రామానికి చెందిన బాలమ్మ గా గుర్తించారు.మృతురాలు యొక్క పెద్ద కుమారుడు వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తలకొండపల్లి ఎస్ఐ ఎ.శ్రీకాంత్ తెలిపారు.

## ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా మహిళ సెక్రటరీ యాట విజయలక్ష్మి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 31 (నేటి శుభోదయ)బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సొంతగూటికి సాదరంగా ఆహ్వానించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ పసుల ప్రభాకర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పస్పురి శంకరయ్య, మాజీ ఎంపీపీ క్యాస గల్ల అనసూయ, కొలుపుల హరినాథ్, మాదని ఫిలిప్స్, ఆడెపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్, గ్యాదపాక నాగరాజు, కుండే సంపత్ కుమార్, బింగి రవి, బింగి లత, యాట శివ, మొర్తల సునీత రమణారెడ్డి, మొరిగాడి మాధవి వెంకటేష్, మోతే కనకమ్మ వెంకటేష్ , చింత కింది రేణుక, రాయపురం శ్రీనివాస్, చెక్కిళ్ళ రవీందర్, ఐలి కృష్ణ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## దోమల నివారణకు మలథియన్ మందు పిచికారి



నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ)జనవరి 31.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో సర్పంచ్ లత శంకర్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో అన్ని విధులలో దోమల నివారణకు మలాథియన్ మందును స్ప్రే చేయించడం జరిగింది. సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు దోమల వల్ల అనారోగ్యానికి గురి కాకుడదని స్ప్రే చేయించడం జరిగింది. ప్రజలు మీ ఇంట్లో చుట్టుపక్కల పరిశుభ్రత ఉంచాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లతశంకర్, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబటి అసభ్య వ్యాఖ్యలు.. ఎస్పీకి తెదేపా నేతల ఫిర్యాదు



గుంటూరు, జనవరి 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై గుంటూరులో తెదేపా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఉద్రిక్తతకు దారితీసింది. గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహాపాపం పేరుతో తెదేపా నేతలు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీ తొలగించాలని, లేకపోతే తామే తొలగిస్తామని వైకాపా నేత అంబటి రాంబాబు శుక్రవారం చెప్పారు. ఈ క్రమంలో శనివారం గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబటి ఫ్లెక్సీ వద్దకు వస్తామని ప్రకటించారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీ వద్దకు భారీగా చేరుకున్నారు. గొడవ జరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఫ్లెక్సీ వద్దకు రావొద్దని అంబటికి పోలీసులు సూచించారు. అయితే, ఆలయంలో పూజల తర్వాత అంబటి ఆ మార్గంలో వెళ్తుండగా తెదేపా శ్రేణులు అడ్డుకున్నాయి. అంబటి కారు దిగేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారించారు. ఆగ్రహంతో ఊగిపోయిన అంబటి రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అంబటిని అక్కడి నుంచి పోలీసులు పంపించేశారు.

### అంబటిపై ఎస్పీకి ఫిర్యాదు

సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు జిల్లా తెదేపా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తెదేపా నేతల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సమాచారం. మరో వైపు గుంటూరు నవభారత్ నగర్లోని అంబటి ఇంటి వద్ద తెదేపా కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎఎ

## అంబటి పై మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు...

### అంబటి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.....

### టిడిపి నేతలు పాతర్లరమేష్, తోపూరి గంగాధర్లు...



నేటి శుభోదయ : అమరావతి జనవరి 31 అంబటి పతనం నేటితో ప్రారంభమైందని ధరిద్రుడు, కామాంధుడైన అంబటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ సమాచార హక్కు విభాగం అధిపతి తోపూరి గంగాధర్ లు తీవ్రంగా ఖండించారు చంద్రబాబుపై అంబటి రాంబాబు ఇచ్చిన వ్యాఖ్యలు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని శనివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అంబటి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు మంగళగిరి ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ కు ఫిర్యాదు చేశారు, తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని తప్పు ద్రోవ పట్టించేందుకు వైసీపీ నేతలు ఆడుతున్న డ్రామా అని వారు విమర్శించారు అంబటి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని పాతర్ల రమేష్ అన్నారు అంబటి అహంకారం తో చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని తోపూరి గంగాధర్ అన్నారు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు బుద్ధి లేకుండా నీచంగా మాట్లాడారని వారు విమర్శించారు కూటమి నేతలను రెచ్చగొట్టేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు అంబటి మాటలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని వారు విమర్శించారు రాష్ట్రం లో అల్లర్లు సృష్టించేందుకు తెలుగుదేశం పార్టీ మా కార్యకర్తలను రెచ్చగొట్టేందుకు అంబటి బూతులు తిట్టాడని వారు విమర్శించారు

## సీఎం చంద్రబాబు పై అంబటి వ్యాఖ్యలు సంస్కారహీనం

### ఘాటుగా స్పందించిన ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు



విజయవాడ, జనవరి 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల పై ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి వ్యాఖ్యల పై ఘాటుగా స్పందించారు. అంబటి రాంబాబు సంస్కారహీనంగా మాట్లాడారని మండిపడ్డారు. “అంబటి అసలు అన్నం తింటున్నాడా లేక గడ్డి తింటున్నాడా?” అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ‘బూతుల మంత్రులు’గా ముద్ర వేయించుకున్నందుకే ప్రజలు వారిని చిత్తుగా ఓడించారని, ఆ ధోరణి వల్లే వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని యార్లగడ్డ విమర్శించారు. ముఖ్యమంత్రి వంటి గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అంబటి చేసిన ‘రోత’ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వైసీపీ నాయకులు తమ నోటిని అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, తెలుగు భాషా మర్యాదలను మంటగలుపుతూ అసభ్యకరంగా మాట్లాడే వారిని అరికట్టేందుకు ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు. సమాజంలో ఇటువంటి ధోరణి పెరగకుండా ఉండాలంటే, ముఖ్యమంత్రిని దూషించిన అంబటి రాంబాబును తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## భీంగల్ మున్సిపాలిటీలో నామినేషనల పరిశీలన



**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)జనవరి 31.: భీంగల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజులలో మొత్తం 113 నామినేషన్ దాఖలు అయ్యాయని అధికారులుతెలిపారు. శనివారం నిర్వహించిన స్క్రూటీనిలో అభ్యర్థుల పత్రాలను అధికారులు పరిశీలించారు. ఈ ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక్క నామినేషన్ ను తిరస్కరించినట్లు తెలిపారు. మిగిలిన నామినేషన్లు చెల్లిబాటు అయ్యాయని అధికారులు వెల్లడించారు.**

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను నూరుశాతం సాధించాలి

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

### పాల్గొన్న ఎన్.. టి.ఆర్

### జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, అధికారులు

ఇబ్రహీంపట్నం, జనవరి 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సంపూర్ణత అభియాన్ 2.0 లక్ష్యాలను నూరుశాతం సాధించటానికి సంబంధిత శాఖల ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని, ఇందులో క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి




అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశించారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో



సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. లక్ష్యాల సాధనకు నిర్దేశించిన ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం ఈనెల 28 నుంచి ప్రారంభమైందన్నారు. ఏప్రిల్ 14 వరకు మొత్తం 77 రోజులపాటు కొనసాగుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ బాధ్యతతో కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలన్నారు. సంపూర్ణతా అభియాన్ ఫోకస్ ఇండికేటర్లయిన ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం ఆయా ఇండికేటర్లపై ప్రత్యేక




శ్రద్ధ పెట్టాలన్నారు. సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం మేరకు 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో వంద శాతం సంతృప్తికర స్థాయిలో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు. మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించి అంగన్వాడి కేంద్రాల్లో 6 నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడమే సంపూర్ణత అభియాన్ లక్ష్యమని పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 కింద ఇంటింటికి నీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైనన్ని టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. పశువులకు టీకాల విషయంలోనూ 100శాతం లక్ష్యాలను సాధించేలా పనిచేయాలన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ శరత్ బాబును

## మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు




నేటి శుభోదయతెలుగు దినపత్రిక 31 జనవరి పల్నాడు జిల్లా కారంపూడి : సి.ఐ శరత్ బాబును ఘన సత్కార్యం దుశాల వాళ్ల తో సత్కరించిన పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కందుకూరు రమేష్ ,




పల్నాడు జిల్లామాచర్ల నియోజకవర్గం కారంపూడి లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ శరత్ బాబును కారంపూడి మండల ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఇటీవల మాచర్ల నియోజకవర్గం కారంపూడి సర్కిల్ కు బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శరత్ బాబు ని మర్యాదపూర్వకంగా పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మరియు కారంపూడి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై గ్రామాలలో అవగాహనా కల్పించాలని కోరారు సిఐ పి శరత్ బాబు సానుకూలంగా స్పందించారు ఖచ్చితంగా గ్రామ లలో ప్రజలు మధ్య ఎటువంటి విభేదాలు రాకుండా అందరు కలసి మెలసి ఉండేలా చట్ట ప్రకారం మా వంతు కృషి చేస్తాము అని అన్నారు ఈ కార్యక్రమం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ మాదిగ ,కారంపూడి మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కోట దాసు,మాదిగ, ఉపాధ్యక్షుడు అల్లి కరుణాకర్ రావు మాదిగ ,సీనియర్ ఎంఆర్పిఎస్ నాయకులు దారువేముల మరి దాసు మాదిగ ,సీనియర్ నాయకులు బాబు మాదిగ, తళ్ల పోగు అచ్యుతరావు, మాదిగ,మరియు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు

## మంత్రి తుమ్మల కు వినతి పత్రం సమర్పించిన

### - నాగండ్ల కోటేశ్వరరావు (కోటి)



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 6వ డివిజన్ లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరావు పాల్గొన్నారు. ఖమ్మం 6వ డివిజన్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలపై వ్యవసాయ సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కి 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు (కోటి ) వినతి పత్రాన్ని సమర్పించారు. 6వడివిజన్ మధ్యలో గుండా వెళుతున్న టువంటి అలుగు కాలువ (వాగు) చాలా దుర్గందంగా నిరుపయోగంగా ఉంది అని, దానిని ఇరువైపులా సుందరీకరణ చేసి అందులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఏర్పాటు చేసినట్లయితే డివిజన్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు. 6వ డివిజన్లో సుమారుగా 3 కిలో మీటర్ల మేరా మట్టి రోడ్లు ఉన్నవి వర్షాకాలం వచ్చినప్పుడు రాకపోకలకు ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. కావున తమరు దయవుంచి 3 కిలో మీటర్ల మేర సిసి రోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేయాలని కోరారు. డివిజన్లో 8,000 మంది జనాభాకు గాను 2 అంగన్వాడి సెంటర్లు ఉన్నవి, అందులో ఒకటి రస్తోగినగర్ కి సపరేటుగా ఒకటి ఉన్నది, మిగిలిన డివిజన్ మొత్తానికి ఒకటే ఉన్నది, కావున జనాభా ప్రతిపాదన ప్రకారం గా ఇంకా ఆరు సెంటర్లో ఈ డివిజన్లో ఉండాలి కానీ ప్రస్తుతానికి రెండు సెంటర్లు అయినా మంజూరు చేసినట్లయితే గర్భిణీలకు , చిన్నపిల్లలకు పోషక ఆహారాలు అందుతాయి. కావున తమరు వెంటనే రెండు సెంటర్లు మంజూరు చేయగలరని మనవి చేశారు. ఆరవ డివిజన్ మొత్తంలో ఒక రేషన్ షాపు కూడా లేదు ప్రజలు, ఏడవ డివిజన్ కి, ఐదవ డివిజన్ కి వెళ్లి రేషన్ తెచ్చుకునే పరిస్థితి ఉన్నది. దాని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ఐదో డివిజన్లో రెండు రేషన్ షాపులు ఉన్నవి ఒకదానిని ఆరో డివిజన్ కు బదిలీ చేసినా లేదా ఒక కొత్త రేషన్ షాపు అయినా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది అని తెలిపారు.

## వైసీపీకి పోయేకాలం వచ్చింది

### అంబటి... జోగి రమేష్ లు అడ్డ గాడిదల్లాగా వాగుతున్నారు.

### వళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడండి .లేదంటే చర్మం వలిచి చెప్పులు కుట్టిస్తాం...

### మదమెక్కిన ఆంబోతులా అంబటి రంకిలేస్తున్నాడు.

### కల్తీ మద్యం కేసులో జైలుకి వెళ్లి వచ్చిన జోగి పిచ్చివాగుడు వాగుతున్నాడు.

### కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,

### రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఆగ్రహం.




తోట్లవల్లూరు, జనవరి 31 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం వచ్చిందని ఆ పార్టీని ప్రజలు రాజకీయ పార్టీగా ఇకపై గుర్తించరని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర వీరంకి గురుమూర్తి అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రులు వైసిపి వెదవలు అంబటి రాంబాబు, జోగి రమేష్ ల వ్యాఖ్యలను గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. వాళ్ళిద్దరూ ఒళ్ళు బలిసి కొట్టుకుంటున్నారన్నారు. మదమెక్కిన ఆంబోతుల్లా వ్యవహరిస్తున్నారని వారి పొగరు తగ్గిస్తామని వారి ముక్కుకు కళ్ళెం వేస్తామని హెచ్చరించారు. వైసిపి పార్టీ అధినేత జగన్ రెడ్డికి ఎలాంటి ఫ్యాక్షన్ రాజకీయాల ఇష్టమో ప్రజలందరికీ తెలుసు అన్నారు. సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపి ,తలని చెల్లిని ఇంటి పట్టుకు రాకుండా చేసిన జగన్ రెడ్డికి ఇలాంటి చచ్చు నాయకులంతా సపోర్టు చేస్తున్నారన్నారు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఈ వైసీపీ గాడిదలకు బుద్ధి రాలేదన్నారు వీరి మాటలకు టిడిపి శ్రేణుల రక్తం సలసలా కాగుతుందన్నారు చంద్రబాబు నాయుడు విషయంలో మరొక్కసారి నోరు జారితే నాలుకలు తెగ్గోస్తామన్నారు మీ చర్మం వలిచి చెప్పులు కుట్టించుకుంటామని హెచ్చరించారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 31 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాడిపల్లి నవ్య శ్రీ కు మద్దతుగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం తథ్యమని అన్నారు. వార్డులో సిసి రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వార్డులో దవాఖాన లేకపోవడం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎన్నికల అనంతరం వార్డులో తప్పకుండా బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవ్య శ్రీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, దాచారం సర్పంచ్ చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, జాకీర్, రాజేశ్వర్ రెడీ, సత్తయ్య, వినయ్, జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 4వ వార్డులో

## రొట్టెల శ్రీనివాస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### వార్డు అభివృద్ధికి 24 గంటలు శ్రమిస్తా: బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్

### ఇంటింటి ప్రచారంలో వెల్లువెత్తిన మద్దతు




గజ్వేల్ నియోజకవర్గం 31 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డులో బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ చేపట్టిన ఇంటింటి ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. శనివారం వార్డులోని పలు కాలనీల్లో పర్యటించిన ఆయనకు మహిళలు, వృద్ధులు, యువత ఘనస్వాగతం పలికారు. రొట్టెల శ్రీనివాస్‌కు రోజురోజుకు ప్రజా మద్దతు పెరుగుతుండటంతో వార్డులో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటు మున్సిపాలిటీ నిధులను తీసుకువచ్చి వార్డును అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వార్డులో మురికి కాలువలు, సీసీ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వార్డులో వైకుంఠధామం లేకపోవడంతో ప్రజలు అంతిమ సంస్కారాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాను గెలిచిన వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు. వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లు రాని వారికి వెంటనే వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది అన్నారు. రేషన్ కార్డులు లేని పేదలకు కొత్త కార్డులు వచ్చేలా పోరాడుతామన్నారు. వార్డు సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేసే తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఎల్లేష్, దేవేందర్, కృష్ణ, వెంకటయ్య, మల్లేశం, మధు, కార్తీక్, బాబు, వినయ్, దాసు, చిన్న రాజలింగం, రవి, రాజు, కుమార్, భాగ్యమ్మ, మంగ, వజ్రమ్మ, లక్ష్మీ, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ఏర్పాటు





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం(నేటిశుభోదయ)జనవరి 31.: ధర్పల్లి మండలంలోని పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో తెలంగాణ యునివర్సిటీ ప్రొఫెసర్స్ ద్వార ఇంటర్ విద్యార్థులకుఉన్నత విద్యపై కెరీర్ గైడెన్స్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్, డాక్టర్ పి.రాజేశ్వర్, సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలురాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణ జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సాయిబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 31: బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేసిన నరేంద్ర వర్మ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బాపట్ల పట్టణ నాయకులు కామిశెట్టి సాయిబాబు సచివాలయం ఇంచార్జ్ ఉదయ్ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు .

## బాపట్ల భావన్నారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి





బాపట్ల నేటి శుభోదయ జనవరి 31 : తిరుపతి లడ్డూలో ఎటువంటి జంతువు కొవ్వు పదార్థం కలవలేదని సిట్ నివేదిక సమర్పణ కూటమి నాయకులు తప్పుడు ప్రచారాలు చేసి పాపం చేశారని ప్రాయచిత్తంగా ఆ ఏడుకొండల స్వామిని క్షమాపణ కోరుతూ బాపట్ల భావన్నారాయణ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందని తెలియజేసిన కోన రఘుపతి. తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన ఛార్జ్ షీట్‌లో స్పష్టం చేయడం జరిగింది. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌరవ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు 31వ తేదీ (శనివారం) ఉదయం 10 గంటలకు బాపట్ల భావన్నారాయణ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి వారు కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మరియు దేవాలయం వెలుపల మీడియా సమావేశం ద్వారా వాస్తవాలను ప్రజలకు తెలియజేసిన మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి , ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణ రెడ్డి , బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు , బాపట్ల ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు , బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి , పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నక్కా వీరారెడ్డి , బాపట్ల నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బడుగు ప్రకాశ్ , బాపట్ల మండలం కన్వీనర్ మరుప్రోలు ఏడుకొండల రెడ్డి , పిట్టలవాని పాలెం మండలం కన్వీనర్ ఉయ్యూరు లీలా శ్రీనివాస రెడ్డి , బాపట్ల నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షుడు పాకాల రాజేష్ , ఎస్సీ విభాగం జిల్లా కార్యదర్శి ఆడే విజయ్ కుమార్ వివిధ విభాగాల లో పదవుల్లో ఉన్న నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ గ్యారేజ్ నందు బాపట్ల జిల్లా ప్రజా రవాణా అధికారి అయిన సిహెచ్ విమల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జనవరి 31: జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్. విమల పర్యవేక్షణలో జరిగిన ఈ ముగింపు సభ, డ్రైవర్లలో స్ఫూర్తిని నింపడమే కాకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించింది. గౌరవ డ్రైవర్లకు సత్కారం: నిరంతర అప్రమత్తతకు నిదర్శనం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణ 'జీరో యాక్సిడెంట్' అవార్డులు. గత 30 ఏళ్లుగా ఒక్క చిన్న ప్రమాదం కూడా లేకుండా, వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన డ్రైవర్లను ప్రశంసా పత్రం మరియు నగదు పురస్కారంతో సత్కరించడం జరిగింది. ఇది కేవలం వారికి దక్కిన గౌరవం.

డ్రైవరే దైవం: డి.పి.టి.ఓ విమల మాట్లాడుతూ, వందలాది మంది ప్రాణాలను తమ చేతుల్లో పెట్టుకుని ప్రయాణించే డ్రైవర్లు సాక్షాత్తు "భగవంతుని స్వరూపం" అని కొనియాడారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏకాగ్రతతో విధి నిర్వహణ చేయగలరని సూచించారు.

ఆర్టీసీ భద్రతకు మారుపేరు: ముఖ్య అతిథి జిల్లా రవాణా అధికారి టి.కె. పరంధామారెడ్డి మాట్లాడుతూ, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ల క్రమశిక్షణపై తనకున్న నమ్మకాన్ని వ్యక్తపరిచారు. రోడ్డుపై వెళ్లే పాదచారులు, సైక్లిస్టుల భద్రత కూడా డ్రైవర్ల అప్రమత్తతపైనే ఆధారపడి ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైవర్లని సత్కరించి వారిని అభినందించారు.

## బాపట్ల తాసిల్దార్ షలీమాకు ఘనంగా సన్మానించిన బీసీ సంఘ నాయకులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 31: విధి నిర్వహణలో ఉత్తమ తహసిల్దార్ గా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతులపైగా ప్రశంస పత్రం అందుకున్న బీసీ మహిళ కావడం బీసీలందరికి గర్వంగా ఉందని బిసి సంఘ నాయకులు తెలిపారు.

## బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగిన పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సభ...



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జనవరి 31 ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్...... అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు పదవీ విరమణ పొందడం శాఖకు ఒక లోటు పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కుటుంబంతో ఆహ్లాదకరంగా గడపాలి జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించి నేడు పదవీ విరమణ పొందుతున్న అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జి.రామాంజనేయులు, ఏఆర్ డీఎస్పీ పి.విజయ సారథి, ఏఎస్ఐ పి. సత్యనారాయణమూర్తి ల గౌరవార్థం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# చిన్నారులను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి..

- వారిని భవితలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..
- చిన్న పిల్లలకు విద్యాబుద్ధులతో కూడిన విలువలను నేర్పించాలి
- అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రిటాలాల్ చందూ
- తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించేందుకు కృషి
- చిన్నారులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
- ఇబ్రహీంపట్నం బచ్ పన్ స్కూల్ డైరెక్టర్ వినోద్ కుమార్
- ఘనంగా ఇబ్రహీంపట్నం వచ్ పన్ స్కూల్ వార్షికోత్సవం
- ఆకట్టుకున్న యాంకర్ బుల్లెట్ భాస్కర్ మిమిక్రీ..




ఇబ్రహీంపట్నం ( నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 31: చిన్నారులను చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించేలా




ప్రోత్సహించాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ రిటాలాల్ చందూ అన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. చిన్నపిల్లలు చదువుతో పాటు క్రీడా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలని అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంబీఆర్ నగర్ లోని బచ్ పన్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రిటాలాల్ చందూ, స్కూల్ డైరెక్టర్ వినోద్ కుమార్, ముదిగొండ అజయ్, డాక్టర్ ప్రకాశ్, బుల్లెట్ భాస్కర్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రిటాలాల్ చందూ మాట్లాడుతూ... చిన్న పిల్లలు




టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఆన్ లైన్ గేమ్ లకు బానిసలు కావొద్దన్నారు. చిన్నారులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు, బాల్యం నుంచే లక్ష్యం ఏర్పాటు చేసుకుని దాని సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. పిల్లలకు మంచి విద్యా బుద్ధులతో కూడిన విలువలను నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తమ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలన్నారు. క్రీడా రంగాలవైపు కూడా చిన్నారులను ప్రోత్సహించాలన్నారు. నేటి తరం చిన్నారులు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. చిన్న పిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఎన్ని తరాల వారికైనా తరగని ఆస్తి కేవలం విద్య ఒక్కటే అని, అది ఎంత పంచితే అంత పెరుగుతుందని విద్యార్థులు సాంకేతిక విద్యను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ... చిన్న పిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం అన్నారు. ఆ దిశగా చిన్నారులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులను ఆకాంక్షించారు. విద్యార్థులు మంచివారితో స్నేహం చేసేలా చూడాలన్నారు. తమ స్కూల్ తక్కువ ఫీజులతో విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని అన్నారు. కేవలం చదువు ఒక్కటే కాకుండా ఆట,పాటల్లో కళా రంగాల్లో,సాంస్కృతిక రూపాల్లో కూడా పిల్లలను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అనంతరం చిన్నపిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక, కార్యక్రమాలు, కరాటే చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులను, చూపరులను కొద్దిసేపు యాంకర్ బుల్లెట్ భాస్కర్ తమ మిమిక్రీతో అలరించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథి ముదిగొండ అజయ్, డాక్టర్ సూర్యప్రకాష్, యాంకర్ బుల్లెట్ భాస్కర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## దోమలు ఈగలకు కారణమైన కళింగ గుడ్ల ఫామ్ ను మూసివేయాలి

### కాలుష్య నివారణ చర్యలు చేపట్టని కళింగ ఫామ్
### కళింగ ఫామ్ ముందు తిమ్మాపూర్ ప్రజలు ధర్నా



గజ్వేల్ నియోజకవర్గం 31 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో దోమలకు, ఈగలకు కారణమైన కళింగ గుడ్ల ఫారంను మూసి వేయాలని తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళింగ ఫామ్ తిమ్మాపూర్ కు కేవలం 800 మీటర్ల దూరంలో ఉన్నదని, ఈ ఫామ్ వదులుతున్న వ్యర్థాల వల్ల తిమ్మాపూర్ గ్రామంలో విపరీతంగా ఈగలు, దోమలు పెరిగాయని పేర్కొన్నారు. కళింగ ఫామ్ యాజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. గతంలో ఈగలు దోమలు పెరిగి గ్రామంలో విష జ్వరాలు పెరిగి గ్రామ ప్రజలు మొత్తం హాస్పిటల్ పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సందర్భంగా డెంగ్యూ జ్వరం వచ్చి ఇద్దరు యువకులు తిమ్మాపూర్ లో మరణించారని అన్నారు. అర్ధరాత్రి అందరు పడుకున్నాక గ్యాస్ ను గాల్లో వదులుతున్నారని, ఆ గ్యాస్ వలన విపరీతమైన వాసనతో గాలి కలుషితమవుతుందని, పొలాల దగ్గర సద్ది తిందాం అన్న ఈగలు విపరీతంగా చుట్టు చేరుతున్నాయని అన్నారు. స్కూళ్లలో పిల్లలకు కూడా మధ్యాహ్నం అన్నం తిందామంటే ఈగలు చుట్టు చేరుతున్నాయని, ఇండ్లలో విపరీతంగా పెరిగిపోయినాయని, కళింగ గుడ్ల ఫామ్ యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, కనీసం పారిశుద్ధ నివారణ చర్యలు కూడా చేపట్టడం లేదని అధికారులు వెంటనే స్పందించి ఇండస్ట్రియల్ చట్టాలను తుంగలో తొక్కి ప్రజల ప్రాణాలకు కారణమైతున్న కళింగ గుడ్ల ఫామ్ యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గుండ్రు నర్సింలు, పోసానిపల్లి స్వామి, కొంతం లక్ష్మయ్య, బుచ్చోళ్ళ కనకయ్య, బోర్ల కనకయ్య, పోసానిపల్లి కనకయ్య, పోసానిపల్లి రమేష్, దండు సత్యనారాయణ, తలకొక్కుల సత్యనారాయణ, గుండ్రు ఉప్పలయ్య, రసమల్ల శ్రీకాంత్, గుండ్రు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశం

### పార్టీ క్యాడర్ కు దిశ నిర్దేశం చేసిన వద్దిరాజు రవిచంద్ర




ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ హయాంలో ఫోన్స్ ట్యాపింగ్ జరిగాయన్న ఆరోపిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలోనే ప్రచారం చేసి, కేసులు పెట్టి ప్రధాన ప్రతిపక్షానికి చెందిన అగ్ర నాయకత్వానికి వరుసగా నోటీసులిస్తూ,విచారిస్తుండడం బాధా కరమన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది భద్రతకు,పోలీసుల విధి నిర్వహణకు సంబంధించినదే తప్ప, ముఖ్యమంత్రి,మంత్రులకు ఇందులో ఏ మాత్రం ప్రమేయం ఉండదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బంజారాహిల్స్ నందినగర్ లోని నివాసానికి పోలీసులు రాత్రి పూట దొంగచాటుగా వచ్చి నోటీసులు అంటించి పోవడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.సిట్ పోలీసులు కేసీఆర్ కి నోటీసులిచ్చిన నేపథ్యంలో ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడాన్ని,విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగూడెంలో ఆదివారం నల్లజెండాలు చేతబట్టి ద్విచక్ర వాహనాలతో భారీ ఊరేగింపు నిర్వహించ నున్నట్లు తెలిపారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలకు అనుగుణంగా శాంతియుత పద్ధతుల్లో జరిపే ఈ నిరసన ప్రదర్శనకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి





రావలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన ఆశావహుల పేర్లతో కూడిన జాబితాను కేటీఆర్ కి పంపడం జరిగిందని,ఆయన అభ్యర్థులను ఖరారు చేసి బీ-ఫారం పంపుతారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తనతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుల ఏకాభిప్రాయంతో ఆశావహుల జాబితాను రూపొందించి పార్టీ అధి నాయకత్వానికి నివేదించినట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు. అభ్యర్థుల ఖరారుకు ముందు సర్వే కూడా గోప్యంగా కొనసాగుతున్నదని, బీ-ఫారం లభించని వారు ఏ మాత్రం నిరాశ చెందకుండా మరింత క్రమశిక్షణతో కార్పోరేషన్ లోని 60 డివిజన్లలో పార్టీకి ఘన విజయం చేకూర్చేందుకు కష్టపడాల్సిందిగా ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం చేశారు.

## విశిష్ట సేవారత్న పురస్కారం అందుకున్న, గండి వెంకన్న గౌడ్




ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అటవీ శాఖ లో వివిధ హోదాలలో విశేషమైన సేవలందించి, పదవీ విరమణ పొందినప్పటికీ సేవాదృక్పదంతో, భద్రాచలం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గా పనిచేస్తూ, సమాజ సేవకే నిరంతరం కృషి చేస్తున్న నిత్య కృషి వలుడు, నిబద్ధత కలిగిన మన గౌడ్ ముద్దుబిడ్డ, ఏజెన్సీ గౌడ్ సంఘం నాయకులు, పెద్దలు గండి వెంకన్న గౌడ్ సేవలను గుర్తించి, తెలుగు కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ అండ్ ఉషోదయ ఫౌండేషన్ వారు, విశిష్ట సేవారత్న పురస్కారం ను ఇచ్చి ఘనంగా సత్కరించింది. ఈ శుభ సందర్భంగా వెంకన్న గౌడ్, ఇంకా మరెన్నో పురాష్కా రాలను అందుకోవాలని కోరుకుంటూ, భద్రాది జిల్లా ఏజెన్సీ గౌడ్ సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేసారు.

## కేశంపేట్ ఎంపీడీఓకు ఘన సన్మానం



కేశంపేట, నేటి శుభోదయ: ఉత్తమ ఎంపీడీఓ అవార్డు అందుకున్న సందర్భంగా కేశంపేట్ మండల ఎంపీడీఓ రవిచందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల చారి, పోల్కొనిగుట్ట తండా గ్రామ సర్పంచ్ భాస్కర్, డిప్యూటీ సర్పంచ్ దేవిరవి నాయక్, కూడల రాజు పాల్గొన్నారు.మండల అభివృద్ధికి విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు ఎంపీడీఓ రవి చంద్ర కుమార్ కు ఈ అవార్డు లభించిందని వారు తెలిపారు. ప్రజలకు చేరువగా పనిచేస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చేసిన ఆయన కృషి అభినందనీయమని కొనియాడారు.

## బెడిసికొట్టిన కాంగ్రెస్ పొత్తు, భవిష్యత్తులో అంతా నష్టమే

### మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐకి కుదరని పొత్తు




ఖమ్మం, నేటి శుభోదయ :::గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్, సిపిఐ పొత్తు కారణంగా రాష్ట్రంలో అనేక జిల్లాల్లో కాంగ్రెస్ కు లాభం జరిగింది. ఆదే పొత్తు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కి లాభం జరిగిన సిపిఐ కి మాత్రం పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్, కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా పొత్తు ఉంటుందని భావించిన నేపథ్యంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో ఆ పొత్తు బెడిసికొట్టింది. ఈ పొత్తు లేని కారణంగా ఇప్పటికి ఇప్పుడు కాంగ్రెస్ కు నష్టం లేకపోయినా భవిష్యత్తులో మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారనే భావనా కలగ మానదు. ఇదే కోవలో సీపీఐ డిమాండ్లకు రాష్ట్ర వ్యాప్తంగా ఒప్పుకోని కాంగ్రెస్ కొత్తగూడెంలో మొత్తం 60కి 60 డివిజన్లలో నామినేషన్లు వేసిన సీపీఐ అభ్యర్థులు, 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెంలో సీపీఐ 30 డివిజన్లు ఇవ్వాలని కోరగా, కాంగ్రెస్ 20 మాత్రమే ఇచ్చేందుకు సుముఖత దీంతో శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో మొత్తం 60 డివిజన్లలోనూ నామినేషన్లు వేసిన సీపీఐ అభ్యర్థులు.ఇల్లందులో సైతం కాంగ్రెస్, సీపీఐ మధ్య దోస్తీ కుదరకపోవడంతో 6 వార్డుల్లో నామినేషన్లు వేసిన సీపీఐ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మునిసిపాలిటీలో మొత్తం 32 వార్డులుండగా, 15 వార్డుల్లో నామినేషన్లు వేసిన సీపీఐ. మొత్తం 32 వార్డుల్లో నామినేషన్లు వేసిన కాంగ్రెస్ భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర మున్సిపాలిటీలో 22 వార్డులుండగా పొత్తు కుదరకపోవడంతో సీపీఐ ఐదు చోట్ల నామినేషన్ వెయ్యగా మొత్తం అన్ని చోట్లా నామినేషన్లు వేసిన కాంగ్రెస్. ఇలా ఉండగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటిరిగా పోటీ చేసిన కొంత లాభం జరిగిన భవిష్యత్తులో మాత్రం ఆ నష్టాన్ని పూడ్చడం ఏవరీ తరం కాదు మరి. ఇగ కాంగ్రెస్ కు రాష్ట్రంలో గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు మరి. పొత్తు విషయంలో సిపిఐ కొన్ని చోట్ల బిఆర్ ఎస్ తో కలిసి పోటీ చేస్తామని చెప్పడం కొసమెరుపు. పొత్తు విషయంలో బెడిసికొట్టింది అనడంలో ఖమ్మం జిల్లాలో ఉన్న మంత్రుల వైఫల్యం అని చెప్పడం కొసమెరుపు. ఇప్పటికైనా కాంగ్రెస్ పునరాలోచన చేసి పొత్తు తో లాభం జరగాలని కోరుకుందాం.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620